SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
Traditional Cure For Toughest Diseases
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్

D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : శనివారం 12 సెప్టెంబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 205



# 'వైఎస్సార్ ఆసరా'కు సీఎం జగన్ శ్రీకారం

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ఆంధ్రప్రదేశ్‌లో బృహత్తర కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం శ్రీకారం చుట్టారు. హామీల బాటలో మరో పెద్ద ఎన్నికల హామీ అమలుకు అడుగు ముందుకు పడింది. సీఎం వైఎస్ జగన్ తన క్యాంపు కార్యాలయంలో 'వైఎస్సార్ ఆసరా' పథకాన్ని ప్రారంభించారు. అధికారంలోకి వచ్చిన రెండో ఏడాది నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తామంటూ ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన పెద్ద హామీ నేటి నుంచి అమలు కానుంది. 8,71,302 పొదుపు సంఘాల్లో 87,74,674 మంది మహిళల పేరుతో బ్యాంకుల్లో ఉన్న అప్పు రూ.27,168.83 కోట్లను ప్రభుత్వం నాలుగు విడతల్లో నేరుగా ఆయా సంఘాల పొదుపు ఖాతాల్లో జమ చేయనుంది. తొలి విడతలో రూ.6,792.20 కోట్లను ఆయా కార్పొరేషన్ల ద్వారా నేడు జమ చేశారు. ఈ మొత్తాన్ని ఎలా ఖర్చు చేసుకోవాలన్న నిర్ణయాన్ని అక్కచెల్లెమ్మలకే వదిలేస్తున్నామని, బ్యాంకర్లు ఆ మొత్తాన్ని పాత అప్పులకు మినహాయించుకో కూడదని సర్కార్ స్పష్టం చేసింది. 2014లో చంద్రబాబు ఎన్నికల ముందు డ్వాక్రా రుణాలన్నీ భేషరతుగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారు. దీంతో మహిళల అప్పులు తీరక, వాటిపై వడ్డీలకు వడ్డీలు పెరిగిపోయాయి. ఫలితంగా అప్పట్లో సుమారు రెండు లక్షల పొదుపు సంఘాలు బ్యాంకుల వద్ద నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు)గా ముద్ర వేయించుకున్నాయి. ఏ గ్రేడ్‌లో ఉండాల్సిన దాదాపు 5 లక్షల సంఘాలు సీ, డీ గ్రేడ్లకు పడిపోయాయి. దీనికితోడు అప్పటి టీడీపీ ప్రభుత్వం జీరో వడ్డీ డబ్బులు రూ.3,036 కోట్ల మేర ఎగ్గొట్టింది. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక సున్నా వడ్డీ పథకం కింద గత ఏడాది రూ.1,400 కోట్లు చెల్లించింది. తాజాగా వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత వంటి పథకాల వల్ల పొదుపు సంఘాల వ్యవస్థ తిరిగి గాడిలో పడింది. దీంతో ఇప్పుడు 99.27 శాతం రుణాలను సకాలంలో చెల్లిస్తున్నాయి.

**మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం: సీఎం జగన్**

మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో 'వైఎస్సార్ ఆసరా' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎన్నికల నాటికి ఉన్న రుణాలన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. 87 లక్షల మంది మహిళలకు రూ.27వేల



కోట్ల రుణాలున్నాయని, నాలుగు విడతల్లో 'వైఎస్సార్ ఆసరా' ద్వారా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. తొలివిడతలో రూ.6,792.20 కోట్లు జమ చేస్తున్నామన్నారు. "పీఅండ్‌జీ, హెచ్‌యూఎల్ లాంటి మల్టీనేషనల్ కంపెనీల ద్వారా మహిళలకు చేయూతనిస్తాం. పసిపిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. తల్లి, బిడ్డలకు పౌష్టికాహారం అందించేలా వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్, ఆరేళ్ల పిల్లల నుంచి ఇంటర్ విద్యార్థుల చదువుల కోసం అమ్మఒడి అమలు చేస్తున్నాం. అమ్మఒడి ద్వారా 82 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కలుగుతుంది. ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన రూ.1800 కోట్ల బకాయిలను చెల్లించాం. హాస్టల్ ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల కోసం వసతి దీవెన అమలు చేస్తున్నాం. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.1400 కోట్లు ఖర్చు చేశాం. 45-60 ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత అందించాం. ఏడాదికి రూ.18,750ల చొప్పున అందిస్తున్నామని" సీఎం పేర్కొన్నారు. 30 లక్షల మంది అక్కాచెల్లెమ్మలకు ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కొంతమంది కావాలనే ఇళ్ల పట్టాల కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని, త్వరలోనే ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రూ.2,250 పింఛన్ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామని, మద్యాన్ని నియంత్రించేందుకు 43వేల బెల్ట్‌షాపులు తొలగించామని పేర్కొన్నారు. 4,380 పర్మిట్ రూమ్‌లను రద్దు చేశాం. 33శాతం మద్యం షాపులు తగ్గించామని వెల్లడించారు. ఏపీలోని ప్రతి ఇంటిలో ఉండేలా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని సీఎం జగన్ తెలిపారు.



# 14 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**దిల్లీ:** ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఉభయ సభల ముందుకు మొత్తం 34 బిల్లులు రానున్నాయి. వీటిలో 23 కొత్త బిల్లులు కాగా, మిగతావి ఇప్పటికే చట్టసభల్లో ప్రవేశపెట్టి స్థాయీ సంఘాల అధ్యయనం కోసం పంపించినవి. ఇందులో 11 బిల్లులను ప్రస్తుతం ఉన్న ఆర్డినెన్స్‌ల స్థానంలో తీసుకొస్తున్నారు. కేంద్ర మంత్రులు, ఎంపీల జీతభత్యాల తగ్గింపు, నిత్యావసర వస్తు చట్ట సవరణ, రైతులు దేశంలో ఎక్కడైనా తమ వస్తువులను విక్రయించుకొనేందుకు, పంటలు వేయడానికి ముందే కార్పొరేట్ సంస్థలతో కుదుర్చుకున్న కొనుగోలు ఒప్పందాలకు హామీ ఇచ్చే బిల్లులు ఉన్నాయి. అలాగే మూడు లేబర్ కోడ్ బిల్లులను చట్టసభల ముందుకు రానున్నాయి.

కొత్తగా ప్రవేశపెట్టబోయే బిల్లులివే..

1.ది మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ (సవరణ) బిల్లు
2. దేశ ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన ది బైల్యాటరల్ నెట్టింగ్ ఫైనాన్షియల్ కాంట్రాక్ట్స్ బిల్లు
3. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలను నాన్‌బ్యాంకింగ్ యేతర కార్యకలాపాలకు అనుమతిచ్చే ది ఫ్యాక్టరీస్ రెగ్యులేషన్ (సవరణ) బిల్లు
4. పీఎఫ్‌ఆర్‌డీఏ నుంచి ఎన్‌పీఎస్ ట్రస్ట్‌ని వేరుచేసేందుకు ఉద్దేశించిన ది పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (సవరణ) బిల్లు
5.వైద్య అనుబంధ విద్యా ప్రమాణాల నిర్వహణ కోసం ఉద్దేశించిన ది నేషనల్ కమిషన్ ఫర్ అల్లైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ బిల్లు
6. సంతాన సాఫల్య కేంద్రాలను పర్యవేక్షించేందుకు ఉద్దేశించిన ది అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (రెగ్యులేషన్) బిల్లు
7. జమ్మూకశ్మీర్ అధికార భాషా బిల్లు
8. దేశరాజధాని ప్రాంత చట్టంలో సవరణకు సంబంధించిన బిల్లు
9. విదేశీ విరాళాల క్రమబద్ధీకరణకు సంబంధించిన ది ఫారిన్ కంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) సవరణ బిల్లు
10. ప్రజాప్రాతినిధ్య చట్టంలో సెక్షన్ 8ఎ సవరణకు సంబంధించిన బిల్లు
11. మాన్యువల్ స్కావెంజర్స్‌కు ఉపాధి, పునరావాస కల్పన చట్టసవరణ బిల్లు
12. జువనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) సవరణ బిల్లు.

ఆర్డినెన్స్ స్థానంలో వచ్చే బిల్లులు

1.రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడైనా విక్రయించుకోవడానికి అనువైన వ్యవసాయదారుల ఉత్పత్తుల వ్యాపారం, వాణిజ్యం (ప్రోత్సాహం, సహకారం) బిల్లు
2. వ్యాపారులతో రైతులు ముందస్తుగా చేసుకొనే ఒప్పందాలకు భరోసా కల్పించే ది ఫార్మర్స్ (ఎంపవర్‌మెంట్ అండ్ ప్రొటెక్షన్) అగ్రిమెంట్ ఆన్ ప్రైసెస్ అండ్ సర్వీసెస్ బిల్లు
3. ది హోమియోపతి సెంట్రల్ కౌన్సిల్ (సవరణ) బిల్లు
4. ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్ (సవరణ) బిల్లు
5. నిత్యావసర వస్తు చట్ట సవరణ బిల్లు
6. ది ఇన్సాల్వెన్సీ బ్యాంక్రప్టీ(రెండో సవరణ) బిల్లు
7. సహకార బ్యాంకుల నియంత్రణను కట్టుదిట్టంచేసేందుకు ఉద్దేశించిన ది బ్యాంకింగ్ రెగ్యులేషన్ (సవరణ) బిల్లు
8. ది ట్యాక్సేషన్ అండ్ అదర్ లాస్ (రిలాక్సేషన్ ఆఫ్ సర్టెయిన్ ప్రొవిజన్స్) బిల్లు
9. అంటువ్యాధుల (సవరణ) బిల్లు
10. మంత్రుల జీతభత్యాల సవరణ బిల్లు
11. పార్లమెంటు సభ్యుల జీతభత్యాల సవరణ బిల్లు.

ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న బిల్లు

1. మార్చి 23న రాజ్యసభలో ప్రవేశపెట్టిన 'ది పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ బిల్లు'ను అక్కడ ఆమోదింపజేసి లోక్‌సభకు తీసుకొస్తారు.

రాజ్యసభ ఆమోదించి లోక్‌సభలో పెండింగ్‌లో ఉన్నవి

1. ది నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి బిల్లు
2. ది నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ బిల్లు.

లోక్‌సభలో ప్రవేశపెట్టిన అనంతరం స్థాయీసంఘం అధ్యయనం చేసిన బిల్లులు

1. ది ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండీషన్స్ కోడ్
2. ది ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్
3. ది కోడ్ ఆన్ స్పెషల్ సెక్యూరిటీ

లోక్‌సభలో ప్రవేశపెట్టినా స్థాయీసంఘానికి ప్రతిపాదించని బిల్లులు

1. ది మేజర్‌పోర్ట్ అథారిటీస్ బిల్లు
2. ది కంపెనీస్ (సవరణ) బిల్లు,
3. నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ బిల్లు
4. రాష్ట్రీయ రక్ష యూనివర్శిటీ బిల్లు 5. ది బ్యాంకింగ్ రెగ్యులేషన్ (సవరణ)బిల్లు.. దీన్ని ఉపసం హరించుకుంటారు.

**పాఠకులకు విజ్ఞప్తి**
www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

# 'కరోనా కష్టకాలాన్ని అధిగమిస్తాం'

## ఉపరాష్ట్రపతి వెంకయ్య ఆశాభావం



**దిల్లీ:** నైతిక విలువలతో కూడిన విద్యను భావితరాలకు అందించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఐక్యరాజ్యసమితి సమాచార కేంద్రం భారత్, భూటాన్ భాగస్వామ్యంతో శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హార్ట్‌ఫుల్‌నెస్ ఎస్సే ఈవెంట్ 2020'ని ఉపరాష్ట్రపతి శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. వసుదైక కుటుంబ విధానంతో భారతావని ముందుకెళ్తోందన్నారు. ఇతరుల కోసం జీవిస్తే ఎక్కువకాలం జీవిస్తామని చెప్పారు. రేపటి తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తోందని.. వాటితో పాటు విలువల ఆధారిత విద్యావ్యవస్థను కొనసాగించాలన్నారు. కరోనా కష్టకాలాన్ని యావత్ ప్రపంచం త్వరలోనే అధిగమిస్తుందని వెంకయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మార్వో కేసులో హైకోర్టు స్టే పై సుప్రీం అసంతృప్తి

**న్యూఢిల్లీ :** మాజీ తహసిల్దార్ అన్నే శ్రీధర్‌పై దాఖలైన క్రిమినల్ కేసు దర్యాప్తుపైన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. అమరావతిలో భూసేకరణ పేరుతో పేద ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములను ఆక్రమించిన ఎమ్మార్వోపై విచారణ జరపకుండా స్టే ఇవ్వడం సరైనది కాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దాఖలు చేసిన పిటిషన్ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు శుక్రవారం విచారణ చేపట్టారు. ఎమ్మార్వో శ్రీధర్‌పై పెద్ద ఎత్తున ఆరోపణలున్నా.. హైకోర్టు స్టే విధించడం సరైనది కాదని తదుపరి కేసు విచారణను ఈనెల 22కి వాయిదా వేశారు. అమరావతి ప్రాంతానికి చెందిన మాజీ తహసీల్దార్ అన్నే శ్రీధర్, బ్రహ్మానంద రెడ్డిలు పేదల భూములను ఆక్రమించారని స్థానిక ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తమకు భూమి ఇవ్వకుంటే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం రాకుండా చేస్తామని పేదలను బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుంది. ఈ నేపథ్యంలో తమపై నమోదు చేసిన కేసులను రద్ద చేయాలని కోరుతూ నిందితులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. నిందితుల అభ్యర్థన మేరకు కేసు దర్యాప్తుపై ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉంది.



# చంద్రబాబు డ్వాక్రా మహిళలని మోసం చేశారు: రోజా

**తాడేపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** అంతర్వేదిలో రథం తగలబడిన సంఘటనలో చంద్రబాబు ప్రవేయం ఉంది. గతంలో రైలు దహనం, రాజధాని భూములు తగలబెట్టించిన ఘనత చంద్రబాబుది. సీబీఐ రాష్టానికి రావద్దని జీవో ఇచ్చిన చంద్రబాబు నేడు సీబీఐ విచారణ కోరుతున్నారు. మా చిత్తశుద్ధి నిరూపించుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీబీఐ విచారణకు ఆదేశించారు అన్నారు నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా. అనంతరం ఆమె వైఎస్సార్ ఆసరా పథకం గురించి మాట్లాడారు. 'డ్వాక్రా అక్క చెల్లమ్మలకి నేడు పండగ రోజు. ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా ద్వారా హామీ నిలబెట్టుకున్నారు. మహిళలు కోసం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి రెండు అడుగులు వేస్తే జగన్‌మోహన్ రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేస్తున్నారు. 90 లక్షల మందికి వైఎస్సార్ ఆసరా ద్వారా మేలు జరిగింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చంద్రబాబులాగా కుంటి సాకులు చెప్పడం జగనన్నకు తెలియదు' అన్నారు రోజా. ఆమె మాట్లాడుతూ.. 'మహిళలు, విద్యార్థులు కోసం సీఎం జగన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారు. ఆడవారికి అండగా ఉంటున్న ముఖ్యమంత్రికి మహిళలు అందరూ రుణపడి ఉంటారు. మహిళలకు ఇచ్చే ఇళ్ల పట్టాలను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు మహిళలను మోసం చేశారు. ప్రజలను తమ సొంత కుటంబ సభ్యులుగా జగన్‌మోహన్ రెడ్డి భావిస్తున్నారు. దళిత మహిళను హోమ్ మంత్రి, ఎస్టీ మహిళను డిప్యూటీ సీఎం చేసిన ఘనత జగనన్నకు దక్కుతుంది. నామినేటెడ్ పనులు, పదవుల్లో 50 శాతం మహిళలకు అవకాశం కల్పించారు. స్త్రీల ఆకాంక్ష మేరకు మద్యపాన నిషేధాన్ని దశల వారిగా అమలు చేస్తున్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తున్నారు. ఆడవారి కోసం చంద్రబాబు ఒక మంచి పథకం కూడా ప్రవేశ పెట్టలేదు. వైఎస్సార్ ఆసరా మీద చంద్రబాబు నిందలు వేస్తున్నారు. కులాలు ,మతాలకు అతీతంగా సీఎం జగన్ సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారు' అని రోజా ప్రశంసించారు.



# రథం దగ్ధంపై సీబీఐ విచారణకు ఉత్తర్వులు



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** తూర్పుగోదావరి జిల్లాలోని అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దివ్య రథం ఆహుతైన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయించాలని ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించారు. దీంతో ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డీజీపీని ముఖ్య మంత్రి ఆదేశించారు. ఆ మేరకు హోంశాఖకు డీజీపీ కార్యాలయం లేఖ రాసింది. ఈనేపథ్యంలో అంతర్వేది ఘటనను సీబీఐ దర్యాప్తునకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఇవాళ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. నిజాలు నిగ్గ తేల్చేందుకే రథం దగ్ధమైన ఘటనపై సీబీఐ విచారణకు ఆదేశించామని హోం మంత్రి సుచరిత తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వంపై ఆరోపణలు సరికాదన్నారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంగణంలోని షెడ్డులో భద్రపరిచిన దివ్య రథం ఈనెల 5వ తేదీ అర్ధరాత్రి దాటాక ఆహుతైంది. 40 అడుగులు ఎత్తు ఉన్న ఈ రథాన్ని 60 ఏళ్ల క్రితం టేకు కలపతో తయారు చేశారు. స్వామివారి కల్యాణోత్స వాల్లో భాగంగా ఏటా ఇక్కడ ఘనంగా రథోత్సవం నిర్వహించడం అనవాయితీ. అయితే.. రథానికి మంటలు అంటుకోవడం ప్రమాదవశాత్తు జరిగిందా, ఆకతాయిల పనా అనేదానిపై పలు సందేహాలు వ్యక్తమయ్యాయి. రథం ఆహుతైన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భాజపా, జనసేన, విశ్వహిందూపరిషత్, పలు హిందూ సంస్థలు ఆందోళనలు చేపట్టాయి. భాజపా, జనసేన చలో అంతర్వేదికి పిలుపు నిచ్చాయి. ఈనేపథ్యంలో రాష్ట్రం ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించింది.

**విలేకరులు కావలెను**
'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం, విశాఖ పశ్చిమం, తూర్పు, పాడేరు, అరకు ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జిల్లా ఇన్‌చార్జ్‌లుగా కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
7032034001, 8500159006

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను. యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu555@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు.
YouTube

# పాక్‌కు భారత్-అమెరికా గట్టి హెచ్చరిక!



**వాషింగ్టన్:** ఉగ్రవాదుల కార్యకలాపాలకు అడ్డాగా మారిన పాకిస్థాన్‌కు భారత్, అమెరికా తీవ్ర హెచ్చరికలు చేశాయి. వెంటనే ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని పాక్‌కు తేల్చి చెప్పాయి. ఆ దిశగా వెంటనే సుస్థిర, తిరుగులేని చర్యలు చేపట్టాలని సూచించాయి. 26/11, పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై దాడికి పాల్పడ్డ దోషులను వెంటనే చట్టం ముందుకు తీసుకురావాలని తేల్చి చెప్పాయి. ఈ మేరకు భారత్-అమెరికా మధ్య జరిగిన 'ఇండియా-యూఎస్ కౌంటర్ టెర్రిరజం జాయింట్ వర్కింగ్ గ్రూప్ వర్చువల్ సమావేశం' అనంతరం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచవ్యాప్తంగా అనుసరించాల్సిన ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించాయి. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగించాలని నిర్ణయించాయి. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అమెరికా పునరుద్ఘాటించింది. అల్‌ఖైదా, ఐసిస్,లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి కరడుగట్టిన ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని తేల్చి చెప్పాయి. వివిధ ఉగ్ర సంస్థలు, ఉగ్రవాదులపై ఆంక్షలు విధించే విషయంలో అవలంబిస్తున్న విధానాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని నిర్ణయించాయి.

# 24గంటల్లో 96వేల కేసులు, 1209 మరణాలు!



**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి ఉగ్రరూపం దాల్చింది. నిత్యం రికార్డుస్థాయిలో పాజిటివ్ కేసులు, మరణాలు నమోదవుతున్నాయి. గడిచిన 24గంటల్లో అత్యధికంగా 96,551 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దీంతో శుక్రవారం నాటికి దేశంలో కరోనా కేసుల సంఖ్య 45లక్షల 62వేలకు చేరింది. వీరిలో ఇప్పటికే 35లక్షల మంది కోలుకోగా మరో 9లక్షల 43వేల యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇక దేశంలో కరోనా సోకి మరణిస్తున్న వారిసంఖ్య క్రమంగా పెరగడం ఆందోళన కలిగించే విషయం. నిన్న ఒక్కరోజే రికార్డుస్థాయిలో 1209 మంది కరోనా రోగులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశంలో ఇప్పటివరకు కరోనా మరణాల సంఖ్య 76,271కి చేరింది. అయితే, కొవిడ్-19తో మరణిస్తున్న వారిలో దాదాపు 70శాతానికిపైగా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారేనని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టంచేస్తోంది. దేశంలో నిత్యం కొవిడ్ నిర్ధారణ పరీక్షలు భారీగా నిర్వహిస్తుండడంతో, అధిక సంఖ్యలో పాజిటివ్ కేసులు బయటపడుతున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ అభిప్రాయపడింది. నిన్న ఒక్కరోజే 11లక్షల 63వేల కొవిడ్ టెస్టులు నిర్వహించినట్లు భారత వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్) వెల్లడించింది. దీంతో ఇప్పటివరకు 5కోట్ల 40లక్షల శాంపిళ్లకు కొవిడ్ టెస్టులు పూర్తిచేసినట్లు పేర్కొంది.

# నితీశ్ హయాంలోనే బిహార్ అభివృద్ధి: మోదీ



**దిల్లీ:** బిహార్‌లో శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు పథకాలకు శ్రీకారం చుట్టారు. దేశంలో మత్స్యరంగాన్ని అభివృద్ధి చేసేందుకు దాదాపు రూ.20,050 కోట్లతో చేపట్టనున్న పీఎం మత్స్య సంపద యోజన పథకాన్ని బిహార్‌లో ప్రారంభించారు. వీడియో కాల్ ద్వారా ప్రధాని గురువారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాడి రైతుల సమస్యలను సైతం పరిష్కరించి, వారికి ఉపయోగపడేలా 'ఈ-గోపాల'అనే యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నుంచి నగదు 10 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి జమ అయింది. అందులో బిహార్ నుంచి 75లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. 21వ శతాబ్దంలో గ్రామాలే దేశాన్ని పటిష్ఠం చేస్తున్నాయి. అందుకే ఈ పథకాల్ని ప్రారంభించాలని నిర్ణయించాం. పీఎంఎంఎస్‌వై పథకం కింద రాబోయే 4-5 ఏళ్లలో రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. అందులో రూ.1700కోట్లతో ఈ రోజు పథకం బిహార్‌లో ప్రారంభమైంది. రాబోయే రోజుల్లో మత్స్య పరిశ్రమ ఎగుమతులు పెరగాలి' అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నితీశ్‌కుమార్ నాయకత్వం గురించి మాట్లాడుతూ.. 'ఆయన హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది. నితీశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన 'అందరికీ నీరు' అనే పథకం అభినందనీయం. ఐదేళ్ల కిందట కేవలం 2శాతం మందికి మాత్రమే తాగునీటి కనెక్షన్ ఉంది.. కానీ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 70శాతం మంది ఈ సదుపాయాన్ని కలిగి ఉండటం ఎంతో గొప్ప విషయం' అని ప్రశంసించారు.

# ఉద్రిక్తతలు ఇలా తగ్గించుకుందాం!



**మాస్కో:** భారత్-చైనా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించే దిశగా కీలక అడుగు పడింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఉభయులకూ మంచిది కాదని ఇరు పక్షాలు అంగీకరించాయి. ఘర్షణలు మరింత ముదిరితే పరిస్థితులు ప్రమాదకర స్థాయికి చేరే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సరిహద్దుల్లో శాంతి నెలకొల్పి యథాతథ స్థితికి చేరుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఐదు అంశాలతో కూడిన ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించారు. మాస్కో వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీవో) సదస్సులో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో మన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సమావేశమయ్యారు. తక్షణమే బలగాల ఉపసంహరణను ప్రారంభించాలని నిర్ణయించారు. సుమారు నాలుగు నెలలుగా తూర్పు లద్దాఖ్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న తరుణంలో ఈ ఒప్పందం కుదరడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**భేటీలో ఖరారైన ఐదు అంశాల ప్రణాళిక..**

విభేదాలు వివాదాలుగా మారకుండా చూసుకోవాలి. ఇరు దేశాధినేతలు పలు భేటీల్లో నిర్ణయించిన అంశాలను మార్గదర్శకంగా తీసుకొని ముందుకు సాగాలి. ప్రస్తుతం సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులు ఉభయులకూ మంచిదికాదు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల సరిహద్దు దళాలు చర్చలు కొనసాగించాలి. వెంటనే సైనిక ఉపసంహరణ చేపట్టాలి. ఎల్‌ఏసీ వద్ద సమాన దూరం పాటించాలి. తద్వారా ఉద్రిక్తతలు తగ్గించేందుకు కృషి చేయాలి. ఇప్పటి వరకు సరిహద్దుల విషయంలో ఇరు దేశాల మధ్య కుదిరిన అన్ని ఒప్పందాలు, ప్రొటోకాల్స్‌కు కట్టుబడి ఉండాలి. సరిహద్దుల్లో శాంతి స్థాపనకు కృషి చేయాలి. ఉద్రిక్తతలు పెంచే ఎలాంటి చర్యలకు పాల్పడొద్దు. సరిహద్దు వివాదాల్ని ప్రత్యేక ప్రతినిధుల బృందం యంత్రాంగం ద్వారా పరిష్కరించుకునేందుకు చర్చలు జరపాలి. ఆ దిశగా ఇప్పటికే ఏర్పడ్డ 'వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ ఆన్ ఇండియా-చైనా బార్డర్ అఫైర్స్'(డబ్ల్యూఎంసీసీ) కమిటీ సమావేశాలు కొనసాగించాలి. ఉద్రిక్తతలు తగ్గిన వెంటనే ఇరు దేశాల మధ్య విశ్వాసం పెంపొందించే దిశగా నిర్మాణాత్మక చర్యల్ని వేగవంతం చేయాలి. ఈ ఐదు అంశాల్ని పటిష్ఠంగా అమలు చేయడం ద్వారా సరిహద్దుల్లో శాంతి, ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని నిర్ణయించారు.

# భారత్-జపాన్ మధ్య కీలక ఒప్పందం!



**దిల్లీ:** సరిహద్దు ప్రాంతంలో నెలకొన్ని ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. దీనిలో భాగంగా చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ వేగంగా పావులు కదుపుతోంది. ఇప్పటికే అత్యాధునికి రఫేల్ యుద్ధవిమానాలను భారత వాయుసేనలో చేర్చిన విషయం తెలిసిందే. తాజాగా జపాన్‌తో రక్షణ సేవలకు సంబంధించిన కీలక ఒప్పందం చేసుకుంది. ముఖ్యంగా ఇరుదేశాల సైనిక సహకారాన్ని పెంచుకోవడంతో పాటు రక్షణ దళాల పరస్పర సేవల వినియోగానికి దోహదం చేసే ఒప్పందంపై సంతకం చేశాయి. భారత్ రక్షణశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్, జపాన్ రాయబారి సుజుకీ సతోషి ఈ ఒప్పందంపై సంతకాలు చేసినట్లు భారత రక్షణమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ ఒప్పందం ద్వారా ఇరుదేశాల రక్షణ సామర్థ్యాలు పెరగడంతోపాటు ద్వైపాక్షిక శిక్షణ కార్యక్రమాలలో దోహదం చేస్తాయని ఇరుదేశాలు అభిప్రాయపడ్డాయి.

# టీకా ప్రయోగాల నిలిపివేత ఓ మేల్కొలుపు..!



**జెనీవా:** తుదిదశలో ఉన్న వ్యాక్సిన్ ప్రయోగాలను తాత్కాలికంగా నిలిపివేయడం ఓ మేల్కొలుపు మాత్రమే అని ప్రపంచ ఆరోగ్య సంస్థ అభిప్రాయపడింది. క్లినికల్ ట్రయల్స్‌లో హెచ్చు తగ్గులు ఉంటాయన డానికి ఇదో ఉదాహరణ మాత్రమే అని డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్ స్పష్టంచేశారు. ఇలాంటి వాటికి మరింత సిద్ధంగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే, ఇలాంటి ఘటనలతో పరిశోధకులు మాత్రం నిరుత్సాహపడే అవసరంలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. వ్యాక్సిన్ ప్రయోగాల్లో ఇలాంటి పరిస్థితులు సర్వసాధారణమని స్పష్టంచేసింది. ఇది వ్యాక్సిన్ తయారీ కంపెనీలు లేదా దేశాల మధ్య పోటీ కాదని, కేవలం ప్రజల ప్రాణాలను రక్షించడం కోసమే వైరస్‌పైనే పోటీ అని ప్రపంచ ఆరోగ్య సంస్థ అత్యవసర విభాగాధిపతి మైక్ రేయాన్ స్పష్టం చేశారు. అంతేకాకుండా కొవిడ్ నిర్ధారణ పరీక్షల ద్వారా అత్యంత తొందరగా వైరస్ సోకిన వారిని గుర్తించడం ద్వారా ముప్పును చాలావరకు తగ్గించవచ్చని సూచించారు.అయితే, కరోనా వైరస్‌ను ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ముమ్మరంగా పరిశోధనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీటిలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో కలిసి ఆస్ట్రాజెనికా తయారుచేసిన వ్యాక్సిన్ ఆశాజనక ఫలితాలు ఇస్తోందని ఇదివరకే ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఇలాంటి సమయంలోనే తాజాగా తుదిదశ ప్రయోగాల్లో పాల్గొన్న ఒక వాలంటీర్‌లో ప్రతికూల ఫలితాలు రావడంతో ప్రయోగాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆస్ట్రాజెనికా ప్రకటించింది. దీంతో ప్రయోగాలు జరుగుతున్న భారత్‌లోనూ వీటిని నిలిపివేస్తున్నట్లు సీరం ఇనిస్టిట్యూట్ వెల్లడించింది.

# చైనా బలగాల మోహరింపుపై తీవ్ర అభ్యంతరం



**దిల్లీ:** సరిహద్దు వెంట చైనా భారీ స్థాయిలో బలగాల్ని మోహరిస్తుండడం పట్ల భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఓవైపు చర్చలు కొనసాగిస్తూనే మరోవైపు సైనికులు, ఆయుధాల్ని సరిహద్దులకు చేరుస్తుండడంపట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని మాస్కోలో జరుగుతున్న ఎస్‌సీవో భేటీ సందర్భంగా ఆ దేశ విదేశాంగ మంత్రి వాంగ్ యీకి మన విదేశాంగ మంత్రి జైశంకర్ తెలియజేశారు. గురువారం ఇరువురి మధ్య రెండున్నర గంటలపాటు సమావేశం జరిగింది. ఉద్రిక్తతల తగ్గింపు దిశగా ఐదు అంశాలతో కూడిన ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు. చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పీఎల్‌ఏ) సరిహద్దుల్లో అవలంబిస్తున్న దురుసు వైఖరి పట్ల భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సరిహద్దుల విషయంలో ఇరు దేశాల మధ్య 1993, 1996లో కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నట్లు స్పష్టం చేసింది. సరిహద్దు నిర్వహణ విషయంలో కుదిరిన ఒప్పందాలకు కట్టుబడి ఉండాలని తేల్చి చెప్పింది. ఈ విషయంలో భారత్ ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య సత్సంబంధాలకు సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం ఎంతో కీలకమని జైశంకర్ స్పష్టం చేశారు. అలా అయితేనే ద్వైపాక్షిక బంధం సాఫీగా ముందుకు సాగుతుందని తెలిపారు. లద్దాఖ్‌లో నెలకొన్న పరిస్థితులతో ఇప్పటికే ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఉద్రిక్తతలు నెలకొన్న అన్ని ప్రాంతాల నుంచి వెంటనే బలగాల్ని ఉపసంహరించాలని జైశంకర్ తేల్చి చెప్పారు. అలా అయితేనే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉంటాయని వివరించారు. చివరగా శాశ్వత స్థావరాలకు తమ బలగాల్ని తరలించే ప్రక్రియను మిలిటరీ కమాండర్లే ఖరారు చేయాలని ఉభయులూ నిర్ణయించారు.

# గోల్డెన్ టెంపుల్‌కు విదేశీ నిదులు: అమిత్‌షా స్పందన




**న్యూఢిల్లీ:** అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌కు విదేశీ నిధులను అనుమతించడంపై హోం మంత్రి అమిత్‌షా స్పందిచారు. విదేశీ సహకార (రెగ్యులేషన్) చట్టం, 2010పై ఈ రోజు తీసుకున్న నిర్ణయం మార్గదర్శకంగా నిలుస్తుందని అమిత్‌షా అన్నారు. ఇది సిక్కు సమాజ అత్యుత్తమ సేవా స్ఫూర్తిని మరోసారి తెలియజేస్తుంది' అని తెలిపారు. ' శ్రీ హర్‌మందిర్ సాహిబ్ వద్ద విదేశీ సహకారం (నియంత్రణ) చట్టం, 2010 పై ఒక మార్గదర్శకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇది మన సిక్కు సోదరీమణుల అత్యుత్తమ సేవా స్ఫూర్తిని మరోసారి ప్రదర్శిస్తుంది' అని అమిత్ షా ట్వీట్ చేశారు. 'శ్రీ దర్బార్ సాహిబ్ ఆశీర్వాదం మనకు బలాన్ని ఇస్తుంది. దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా సంగత్ సేవ చేయలేకపోయింది. శ్రీ హర్ మందిర్ సాహిబ్‌కు ఎఫ్‌సీఆర్‌ఏను అనుమతిస్తూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా సంగత్, శ్రీ దర్బార్ సాహిబ్‌ల సేవ బంధాన్ని మరింత పటిష్టం చేసిన క్షణం' అని అమిత్‌షా తన క్యాప్షన్‌లో జోడించారు. పంజాబ్‌లోని సచ్‌ఖండ్ శ్రీ హర్మాందిర్ సాహిబ్-దర్బార్ సాహిబ్‌కు 2010లో విదేశీ సహకారం (నియంత్రణ) చట్టం కింద ఐదేళ్ల వరకు చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్‌ను మంజూరు చేసినట్లు మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ఇది సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి విదేశీ నిధులును సేకరించడానికి వీలు కల్పిస్తుంది. కొంత మంది వ్యక్తులు లేదా సంఘాలు విదేవీ సహకారం పొందటానికి, విదేశీ నిధుల వినియోగాన్ని నియంత్రించడానికి విదేశీ సహకార చట్టాన్ని కేంద్రప్రభుత్వం రూపొందించింది. విదేశీ నిధులను పక్కదోవ పట్టించడానికి చెక్ పెట్టేందుకు 2010లో ఎఫ్‌సీఆర్‌ఏ చట్టాన్ని పార్లమెంట్ అమలు చేసింది.

# సుశాంత్ కేసు..కోర్టు ఆశ్చర్యం



**ముంబయి:** బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పూత్ అనుమానాస్పద మృతి కేసుకు సంబధించి మీడియాలో వార్తలకు అడ్డే లేకుండా పోయింది. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ మీడియాపై ప్రభుత్వానికి నియంత్రణ లేదని తెలిసి బాంబే హైకోర్టు గురువారం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. టెలివిజన్ వార్తలను ప్రభుత్వం ఎందుకు నియంత్రించకూడదని ప్రశ్నించింది. సుశాంత్ మృతి కేసులో మీడియాలో ప్రసారం అవుతోన్న వార్తలను నిరోధించేలా ఆదేశించాలంటూ కొందరు వ్యక్తులు హైకోర్టు పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. అలాగే వార్తల ప్రసారంలో, ముఖ్యంగా తీవ్ర వివాదాస్పద వార్తల విషయంలో ప్రభుత్వ నియంత్రణ పరిధి ఏ మేరకో వెల్లడించాలంది. దర్యాప్తునకు సంబంధించిన వివరాలను మీడియా, ప్రజలకు దర్యాప్తు సంస్థలు లీక్ చేస్తున్నాయన్న ఓ పిటిషనర్ ఆరోపణ మేరకు.. ఈడీ, సీబీఐ, ఎన్‌సీబీని ఈ విచారణలో కోర్టు భాగం చేసింది. రియాను ప్రతివాదిగా చేర్చమని కోరగా..అందుకు కోర్టు నిరాకరించింది. కాగా, పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎనిమిది మంది ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు కూడా ఉన్నారు. చాలా టీవీ ఛానళ్లు సుశాంత్ కేసులో సమాంతర దర్యాప్తు జరుపుతున్నాయని, ముంబయి పోలీసులను తప్పుగా చూపే ప్రయత్నం జరుగుతోందని పిటిషనర్లు కోర్టుకు వెల్లడించారు. ముంబయి పోలీసులు నిందితులు, డ్రగ్ మాఫియాకు రక్షణ కల్పిస్తున్నారంటూ ఛానళ్లు ప్రసారం చేస్తున్నాయని ఆరోపించారు. ఇదిలా ఉండగా..సెప్టెంబరు మూడున ఇదే అంశంపై టీవీ ఛానళ్లు సంయమనం పాటించాలంటూ కోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఏదేమైనప్పటికీ, ఆ ఉత్తర్వులను మీడియా దృష్టిలో పెట్టుకుంటుందని కోర్టు విశ్వసిస్తుందని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

# కిమ్ చాలా తెలివైన వాడు



**వాషింగ్టన్:** వాషింగ్టన్ పోస్ట్ ఎడిటర్, సీనియర్ పాత్రికేయుడు 77 ఏళ్ళ బాబ్ వుడ్‌వర్డ్ రాసి 'రేజ్' 'పేరుతో ప్రచురించిన పుస్తకంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంతరంగం స్పష్టమైంది. సీనియర్ జర్నలిస్టు వుడ్‌వర్డ్ గత డిసెంబర్ నుంచి జూలై వరకు పలు దఫాలుగా జరిపిన 18 ఇంటర్వ్యూల వివరాలను పుస్తకరూపంలో తీసుకొచ్చారు. 2018లో సింగపూర్‌లో ఉత్తర కొరియా అ్యధ్యక్షుడు కిమ్‌ని మొదటిసారి కలిసినప్పుడే తనని ఆకట్టుకున్నాడని, కిమ్ చాలా తెలివైన వ్యక్తి అనీ, ఆయన తనకి అన్ని విషయాలు చెప్పాడనీ, చివరకు తన సొంత అంకుల్‌ని చంపిన వైనాన్నీ గ్రాఫిక్స్‌లో వివరించాడని ట్రంప్ పేర్కొన్నట్టు పుస్తక రచయిత వెల్లడించారు. కిమ్‌తో అణ్వాయుధాలపై జరిగిన చర్చలను ప్రస్తావిస్తూ, ఉత్తర కొరియా అణ్వాయుధాల తయారీని ఎప్పటికీ వీడబోదని, అమెరికా ఇంటెలిజెన్స్ అధికారుల అంచనాలు తప్పని ట్రంప్ కొట్టిపారేశారు. ఉత్తర కొరియాని ఎలా దారిలోకి తెచ్చుకోవాలో సీఐఏకీ తెలియదని ట్రంప్ చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు అవసరం లేని రేటింగ్ ఇచ్చారని ట్రంప్ వ్యాఖ్యానించారు. దేశంలో గతంలో ఎప్పుడూ లేని అణ్వాయుధ వ్యవస్థని ఏర్పాటు చేశానని, అమెరికాకి ఉన్న రహస్య ఆయుధాలు ప్రపంచంలో మరెవ్వరికీ లేవని, ట్రంప్ చెప్పినట్లు ఈ పుస్తక రచయిత పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని కావాలనే తక్కువ చేసి మాట్లాడిన విషయాన్ని అంగీకరించిన ట్రంప్, ప్రజలను భయభ్రాంతుకు గురిచేయడం ఇష్టంలేకనే తానలా మాట్లాడానన్నారు. సెప్టెంబర్ 15న మార్కెట్‌లోకి విడుదల కానుంది.

# వీసాల రద్దు జాతి వివక్షే..! చైనా




**బీజింగ్:** చైనాకు చెందిన దాదాపు వెయ్యిమందికిపైగా విద్యార్థులు, పరిశోధకుల వీసాలను అమెరికా రద్దుచేసిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా చైనా స్పందించింది. చైనా విద్యార్థుల వీసాలను రద్దుచేయడం రాజకీయ కక్షతోపాటు జాతి వివక్ష చూపించడమేనని ఆరోపించింది. దీనిపై ప్రతి స్పందించే హక్కు చైనాకు ఉందని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఝూవో లిజియన్ స్పష్టం చేశారు. వివిధ కారణాలతో చైనా విద్యార్థులపై చర్యలు తీసుకుంటూ, అమెరికాలో వారిని అణచివేతకు గురిచేయడాన్ని వెంటనే ఆపాలని అన్నారు. ఈ చర్యలు చైనా విద్యార్థుల మానవ హక్కులను కాలరాయడమేనని ఝూవో లిజియన్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, చట్ట వ్యతిరేక వాణిజ్య పద్ధతులు, గూఢచర్యానికి చైనా పాల్పడుతున్నట్లు అమెరికా ఆరోపిస్తోంది. ఇలా అమెరికా మేధో సంపత్తితోపాటు కరోనా వైరస్ పరిశోధనా సమాచారాన్ని తస్కరించేందుకు విద్యార్థి వీసాలను చైనా దుర్వినియోగం చేస్తోందని ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది. జాతీయ భద్రతకు ప్రమాదం పొంచి ఉన్నందున, ఇప్పటివరకు దాదాపు వెయ్యిమంది విద్యార్థుల, పరిశోధకుల వీసాలను రద్దుచేసినట్లు అమెరికా తాజాగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో అమెరికా తీరుపై మండిపడిన చైనా, విద్యార్థులపై కక్షసాధింపు చర్యలు ఆపాలని సూచించింది.




**విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ వార్తలు**




పార్వతీపురం పట్టణం, వై.కే.ఏం కాలనీలో గల మహిళా సమాఖ్య భవనంలో ప్రారంభిస్తూన్నటు వంటి "వైయస్అర్ ఆసరా పథకం" కార్యక్రమం ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ పార్వతీపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు", కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, మహిళా సంఘాల సభ్యులు.

– వార్తావళి, పార్వతీపురం

# జన్మంతా జగనన్నకు రుణపడి ఉంటాం

## కృతజ్ఞతలు తెలిపిన డ్వాక్రా మహిళలు

**ఎస్‌కోట, వార్తావళి, సెప్టెంబర్ 11 :** తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించి, ఆర్థికంగా తమ కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని పలువురు డ్వాక్రా మహిళలు అన్నారు. వైఎస్ఆర్ ఆసరా మరో గొప్ప పథకమని, ఇది ఈ కష్టకాలంలో తమకు ఎంతగానో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకాడక, ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలన్నీ అమలు చేస్తున్నందుకు సిఎంకు ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజల కష్టాలను గుర్తించారు**

**మజ్జి వరలక్ష్మి, సాయిరాం మహిళా పొదుపు సంఘం, ఎం.కొత్తవలస, బొండపల్లి మండలం.**

మా కష్టాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి గారు గుర్తించారు. అందుకే ఈ కష్టకాలంలో వైఎస్ఆర్ ఆసరాతో మా కుటుంబాలను ఆదుకుంటున్నారు. మేము తీసుకున్న రుణాలను నాలుగు విడతల్లో తీరుస్తున్నారు. ఈ మధ్యనే సున్నా వడ్డీ కూడా చెల్లించారు. గత ప్రభుత్వ హాయంలో మేమంతా అప్పుల్లో కూరుకుపోగా, ఇప్పుడు మాత్రం అప్పులన్నీ తీరి ఆనందంగా ఉన్నాం.

**అవసరాలు తీరుతున్నాయి**

**బి.సుజాత, రాయగడ మజ్జిగౌరమ్మ పొదుపు సంఘం, గుండాలపేట, విజయనగరం.**

మేము అడగకముందే మా అవసరాలను తీరుస్తున్న ముఖ్యమంత్రి గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము. వైఎస్ఆర్ పథకం ద్వారా, గతంలో మేము కట్టిన అప్పు సొమ్మంతా తిరిగి ఇచ్చేస్తున్నారు. ఇలాంటి కష్ట సమయంలో ఈ సొమ్ము మాకెంతో ఉపయోగపడుతుంది. ఎవరికి ఏ రకంగా మేలు చేయాలో, ఆ రకంగానే ఆదుకుంటున్నమన ముఖ్యమంత్రి గారు కలకాలం చల్లగా ఉండాలి.

**మాటతప్పని ముఖ్యమంత్రి**

**బి.సన్యాసమ్మ, అయ్యప్పస్వామి పొదుపు సంఘం, గుర్ల.**

మాట తప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రి మన వైఎస్ జగన్ మోహనరెడ్డి గారు. తన పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి, మమ్మల్నందరినీ రుణవిముక్తి చేస్తున్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని నవరత్నాల్లో చేర్చడమే కాకుండా, మేము అడగకుండానే దానిని అమలు చేసి, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. మేము చేసిన అప్పులన్నీ తీర్చేశారు. ఆయనకు మా మహిళలంతా ఎల్లవేళలా రుణపడి ఉంటారు.

**ముగ్గురమ్మల మాట విని....**

**గడి జ్యోతి, శ్రీగౌరి-1 పొదుపు సంఘం, భవానీ నగర్, శృంగవరపుకోట.**

విజయమ్మ, పర్విళమ్మ, భారతమ్మల మాటలు విని, మహిళల కష్టాలను తొలగిస్తున్నారు మన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిగారు. తన 3,648 కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని, అన్ని వర్గాలకూ మేలు చేస్తూ పరిపాలన సాగిస్తున్నారు. ఇన్ని ప్రభుత్వాలు వచ్చినా, ప్రజలను ఇంతగా ఆదుకున్న ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదు. మొన్ననే సున్నా వడ్డీ ఇచ్చారు. ఈ మధ్యనే జగనన్న చేయూత ద్వారా ఆర్థికసాయం అందించారు. అమ్మఒడి కూడా తల్లుల ఖాతాల్లోనే వేస్తున్నారు. అడిగిన వెంటనే బియ్యం కార్డు మంజూరు చేస్తున్నారు. పేదలంటే ముఖ్యమంత్రికి ఎంతో ప్రేమ.



ఎన్నికల హామీ నెరవేరుస్తూ వై.ఎస్.ఆర్. ఆసరా పథకం ద్వారా తమను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు ముఖ్యమంత్రి శ్రీ జగన్ చిత్రపటానికి విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాలతో అభిషేకం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి, పలువురు స్వయంశక్తి సంఘాల మహిళలు.

– వార్తావళి, విజయనగరం

# ఉచిత ఆక్సిజన్ చెకప్ కేంద్రాలు సద్వినియోగించుకోవాలి: ఆమ్ ఆద్మీ




**జియ్యమ్మవలస, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సూచనలు మేరకు చేపట్టిన ఉచిత ఆక్సిజన్ చెకప్ కేంద్రాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగించుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గం కన్వినర్ తిప్పాన కోటేశ్వరరావు కోరారు. శుక్రవారం నాడు గాజులరేగ శాలివీధిలో ఆక్సిజన్ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసారు. సుమారు 150 మంది వరకూ ఆక్సిజన్, పల్స్ చెక్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ముందుగా ఆక్సిజన్, పల్స్ చెక్ చేసుకోవడం వలన పరిస్థితిని తెలుసుకోవచ్చని, ఇబ్బందులున్నవారు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చేంతవరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు ఈ కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూరాడ శ్రీనివాస్, సైలాడ రమణ, కిలాని శ్రీను పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్‌కి జీతాలు చెల్లించాలి

## సిపిఐ కార్యదర్శి సహాయ కార్యదర్శి బుగత అశోక్




**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** కరోనా నేపథ్యంలో ప్రైవేట్ సంస్థల్లో టీచింగ్ నాన్-టీచింగ్ చేస్తున్న టీచర్లకు లెక్చరర్లకు చెల్లించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు, ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలో పనిచేస్తున్న టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు చెల్లించాలని సిపిఐ సహాయ కార్యదర్శి బుగత అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మి అప్పలరాజు దొర, జిల్లా సమితి సభ్యులు టీ .జీవన్ లు సంయుక్తముగా సిపిఐ అమర్ భవన్లో పత్రికా సమావేశం జరిగింది, అనంతరం బుగత అశోక్ మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో ప్రైవేటు స్కూల్స్ కాలేజీల్లో పనిచేస్తున్న టీచింగ్ -నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రైవేటు విద్యా సంస్థలు నుండి ఉద్యోగాలను అకస్మాత్తుగా తీసేయడంతో జీతాలు ఆపడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డారు అని అన్నారు, కుటుంబాన్ని పోషించు కోలేక అనేకమంది ఉన్నతమైన డిగ్రీలు చదివినప్పటికీ రోడ్లపైన, ప్లాట్ఫారం పైన అనేకమైన వ్యాపారాలు చేసుకుంటూ దుర్భర జీవితం అనుభవిస్తున్న సందర్భంలో కొందరు, భవిష్యత్తుపై ఆందోళన చెంది ఆత్మహత్యలకు కూడా పాల్పడిన సందర్భంలో, దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ, దాని అనుబంధ సంఘాలు అనేక రకాలైన ఆందోళనలు నిర్వహించిన ఫలితముగా ప్రభుత్వం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారిచే మెమో నెంబరు ఈ ఎస్ ఈ ఓ - 17/207/2020,, మెమోను సెప్టెంబర్ 1, 2002,లో విడుదల చేసినప్పటికీ అనేక ప్రైవేట్ కాలేజీలో జీతాలు చెల్లించకుండా టీచింగ్ నాన్-టీచింగ్ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెలగాడ రాజేష్, ఎస్. సునీల్ లండ శివ, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్‌లో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ తేదీలను ఆలయ ఈవో ప్రకటించారు వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఉత్సవాలు నెల రోజుల పాటు నిర్వహిస్తారు. అక్టోబర్ 2న మండల దీక్ష ప్రారంభం కాగా, అదేరోజు పందిరిరాట ఉంటుంది. 22న అర్ధమండల దీక్ష, 26న తోలేళ్ల ఉత్సవం, 27న సిరిమానోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. నవంబరు 3న తెప్పోత్సవంతో ఈ వేడుకలు ముగుస్తాయని ఈవో వెల్లడించారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాల నిర్వాహణ ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో మాస్క్, వ్యక్తిగత దూరం లాంటి నిబంధనలను భక్తులు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అమ్మవారి సిరిమాను చెట్టు గుర్తింపు వంటి ప్రక్రియ సైతం నిబంధనల మేరకే కొనసాగుతుందని స్పష్టం చేశారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలకు ప్రత్యేక దర్శనాలకు అనుమతి లేదని తెలిపారు. అయితే ఎంతమంది భక్తులకు దర్శనం కల్పించాలన్నది ఇంకా తెలియాల్సి ఉంది. దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలో గల మూడు రథాలను సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

# వైఎస్సార్ ఆసరా"తో అక్కాచెల్లెమ్మలకు బాసట




**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** రాష్ట్రంలోని 8 లక్షల 71 వేల 302 పొదుపు సంఘాల్లోని 87 లక్షల 74 వేల674మంది అక్కాచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వై.యస్.ఆర్.ఆసరా పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం రూ.27,168.83 కోట్ల రుణాలను నాలుగు విడతల్లో చెల్లిస్తున్నట్లు సిఎం చెప్పారు. శుక్రవారం ఉదయం సిఎం క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.ఆర్.ఆసరా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ 21వ శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళలు మీరేనని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖామాత్యులు ధర్మాన క్రిష్ణ దాస్, శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు,రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు, పాలకొండ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి, డిసిసిబి ఛైర్మన్ పాలవలస విక్రాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.నగేష్, బిసి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, మెప్మా పథక సంచాలకులు ఎం.కిరణ్ కుమార్, మాజీ కేంద్ర మంత్రి డా.కిల్లి కృపారాణి., దువ్వాడ శ్రీనివాస్, మామిడి శ్రీకాంత్, సుగుణారెడ్డి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధులకి అండగా రాష్ట్ర ప్రభుత్వం: డి.డి. సునీల్ రాజకుమార్

## బీఎన్ఆర్ ఆశ్రమం నిర్వాహకులను అభినందించిన సీపీఓ విజయలక్ష్మి




**సాలూరు, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ప్రస్తుత సమాజంలో వృద్ధులు, వారి గతజీవన ప్రమాణాలను విలువ కట్టలేమని అందుకే ప్రతిఒక్కరు వృద్ధులకు ప్రత్యేకమైన విలువ నివ్వాలని విజయనగరం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్ట్ సునీల్ రాజకుమార్ అన్నారు శుక్రవారం అట్టాడ లోని బీఎన్ఆర్ ఆశ్రమంలో జరిగిన "వృద్ధులు-నేటి సమాజానికి పెద్దలు "అనే సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు రాష్ట్రంలో వృద్ధులను ఆదుకోవ డానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమప థకాలు అమలు చేస్తున్నారని సమయానికి వృద్ధులకు భోజనం తో పాటుగా వారి ఆరోగ్యం దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవాలని సునీల్ రాజకుమార్ అన్నారు వృద్ధులకు పింఛన్లు అందకపోతే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు,జిల్లాలో ప్రతి పంచాయతీ పరిధిలో పరిశుభ్రతకు తగినంత సమయం నిధులు కేటాయిస్తున్నామని అన్నారు, కార్యక్ర మంలో పాల్గొన్న మరో అతిథి జిల్లా చీఫ్ ప్లానిం గ్ అధికారిణి శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ బీఎన్ఆర్ ఆశ్రమం నిర్వహణ చాలా బాగుందని మంచి ప్రశాంతమైన వాతావరణం లో నిర్మించారని వృద్ధులకు సేవ చెయ్య డమంటే భగవంతుడుకి సేవ చెయ్యడమేనని చెపుతూనే ఆశ్రమం నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు,వృద్ధులు ఆరోగ్యం గా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కోరారు ఆశ్రమం నిర్వహణకు తమవంతు సహాయం అందిస్తామని అన్నారు,వృద్ధులు నేటి సమాజానికి మార్గ దర్శకులని కొనియాడారు,ఈ సందర్భంగా ఆశ్రమంలో ని వృద్ధులకు సీపిఓ,విజయలక్ష్మి, డి.డి. సునీల్ రాజకుమార్ ఇద్దరు పండ్లు, దుస్తులు, అందచేసి ఆశ్రమం లో మొక్కలు నాటారు, ఆశ్రమం నిర్వహకురాలు శ్రీమతి హరిత సాయి,అతిథులను సత్కరించారు కార్యక్రమంలో వర్రి బాబ్జి,సుంకరి రామకృష్ణ, కోరుకొండ బుజ్జి, రెడ్డిపల్లి శ్రీను,బసవ సత్యనారాయణ, పోటుపురెడ్డి శ్రీను, పూసర్ల రాజేశ్, మట్టా గోవింద్,పల్ల రమేష్, ఎర్నాయ్డు పాల్గొన్నారు.

# జాతీయ ఉపకారవేతనములకు సంబందించి విద్యార్థులు, విద్యా సంస్థలకు సూచనలు

**పూసపాటిరేగ, వార్తావళి, సెప్టెంబర్ 11 :** 2020-21 విద్యా సంవత్సరమునకు సంబంధించి, మైనారిటీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, మెరిట్ కం మీన్స్ జాతీయ ఉపకారవేతనముల కొరకు విద్యార్థులు తే.31.10.2020 ది లోపు ధరఖాస్తులను చేసుకొనుట గురించి ఇదివరలో జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం ద్వారా ప్రకటన ఇవ్వటం జరిగినది. సదరు ప్రకటనకు కొనసాగింపుగా విద్యార్థులు మరియు విద్యాసంస్థలు జాతీయ ఉపకార వేతనములకు ధరఖాస్తు చేయుటలో(విద్యార్థులు), ధరఖాస్తులను తనిఖీ చేసి జిల్లా కార్యాలయమునకు ఆన్ లైన్ లో పంపుటలో (విద్యా సంస్థలు)కు ఈ క్రింది నాలుగు సూచనలను పాటించవలసినదిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, విజయనగరం జిల్లా శ్రీమతి ఎమ్.అన్నపూర్ణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 2020-21 విద్యా సంవత్సరము నుండి విద్యార్థుల యొక్క ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, మెరిట్ కం మీన్స్ జాతీయ ఉపకారవేతనములు నూరు శాతం ఆధార్ నెంబర్, ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగును.

# హిందూ సోదరులకు మద్దతుగా ధర్నా



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** భారతీయ జనతాపార్టీ మరియు జనసేన సంయుక్తంగా విజయనగరం కలెక్టరేట్ వద్ద అంతర్వేది సంఘటనలో అన్యాయంగా అరెస్ట్ అయిన హిందూ సోదరులకు మద్దతుగా ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రెడ్డి పావని మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా అనేక హిందూ దేవాల యాలపై దాడులు జరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు తక్షణమే వాటన్నిటిపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని ఆమె డిమాండ్ చేశారు అలాగే అంతర్వేది విషయంలో ప్రభుత్వం సిబిఐ ఎంక్వైరీ ఇవ్వడం భారతీయ జనతా పార్టీ మరి యు జనసేన కూటమి విజయంగా చెప్పారు జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి పాకలపాటి సన్యాసిరాజు గారు మాట్లాడుతూ అరెస్ట్ చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు జనసేన నాయకులు యశస్విని మాట్లాడుతూ దాడి చేసిన వారి మీద కాకుండా అమాయకులైన ప్రజలపై కేసులు పెట్టడం దారుణమన్నారు వాటిని తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు ధర్నా అనంతరం కలెక్టర్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** విజయనగరం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ప్రజలను తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ బుగత అశోక్ డిమాండ్ చేశారు. ఈరోజు అనగా శుక్రవారం జిల్లాలో కరువు పర్యటనలో భాగంగా నెల్లిమర్ల మండలంలో పలు గ్రామాల్లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తాలాడ సన్నిబాబు ఆధ్వర్యంలో కరువు పర్యటన చేయడం జరిగింది. జిల్లా సహాయ కార్యదర్శి, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ బుగత అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజు దొర, జిల్లా సమితి సభ్యులు టి జీవన్ తదితరుల నేతృత్వంలో కరువు యాత్ర జరిగింది. జరాజపు పేట, కొండవెలగాడ, గుంపం, అలుగోలు, తదితర గ్రామాల్లో పర్యటించి ఎండిన వరినాట్లు విలేకరులకు చూపిస్తూ, మరొక ప్రాంతం లో వేసిన పంట పొలంలో బీడిబారిన నేలపై బకెట్లతో నీరు వేస్తూ వినూత్నమైన పద్ధతిలో నిరసన తెలియజేయడమైనది, ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ నెల్లిమర్ల మండలములో 35 పంచాయితీలు, అలాగే జిల్లా వ్యాప్తముగా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండక దుర్భిక్షం అనుభవి స్తున్నారని, వెంటనే పాలకులు ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రత్యేక్షంగా పరిశీలించి జిల్లాను కరువు ప్రాంతముగా ప్రకటించి రైతాంగాన్ని, ప్రజానీకాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెలగాడ రాజేష్, సంకురుభుక్త సునీల్, లండ శివ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పాజిటివ్ కేసులు నమోదు

## రెవిన్యూ డివిజనల్ అధికారి బి.హెచ్. భవానిశంకర్

**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ఎస్.కోట మండలం ధర్మవరం, కొత్తవలస మండలం మంగళంపాలెం, దేశపాత్రునిపాలెం గ్రామాలలో ఒక్కొక్క కరోనా పాజిటివ్ కేసు నమోదైన దృష్ట్యా కంటైన్మెంట్ జోన్ గా ప్రకటిస్తూ విజయనగరం రెవిన్యూ డివిజనల్ అధికారి బి.హెచ్. భవానిశంకర్ ఉత్తర్వులు జారీచేసారు. కంటైన్మెంట్ జోన్ ప్రాంతాలలో కరోనా పాజిటివ్ కేసు నివాసి గృహం నుండి 200 మీటర్ల వరకు కంటైన్మెంట్ జోన్ గాను, 400 మీటర్ల వరకు బఫర్ కంటైన్మెంట్ జోన్ గా ను, ప్రకటించామని తెలిపారు. కంటైన్మెంట్ పరిధిలో గల ప్రజలంతా అత్యవసర నిమిత్తం తప్ప బయటకు రాకూడదని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రజలంతా వీలున్నంత వరకు గృహ నిర్భంధంలో ఉండాలని, మాస్క్ లు, గ్లౌజ్ లు తప్పకుండా వినియోగించాలని, వ్యక్తుల మధ్య దూరాన్ని పాటిస్తూ ఆరోగ్య సేతు యాప్ డౌన్ లో డ్ చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కరోనా లక్షణాలైన దగ్గు, జలుబు, జ్వరం ఉన్నవారు నిర్ధారణ పరీక్షలు జరుపుకోవాలన్నారు. పాజిటివ్ నమైదైన వ్యక్తితో కాంటాక్ట్ యైన వారు వెంటనే హోమ్ క్వారంటైన్ లోనికి వెళ్లాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని హైపోక్లోరేడ్ ద్రావణాన్ని పిచికారి చేయడం జరుగుతుందన్నారు. కంటైన్మెంట్ జోన్ పరిధిలో చెక్ పోస్టులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రజలంతా జాగ్రత్తగా, స్వీయ రక్షణలో ఉండాలని తెలిపారు.

# ఆప్కో చేనేత వస్త్రములు ఒకటి కొంటే రెండు ఉచితం

**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ ఆప్కో రాబోయే దసరా పర్వదినం సందర్భంగా ఎంపిక చేసిన చేనేత వస్త్రాలను ఒకటి కొంటే రెండు ఉచితం అనగా 1o2 బంపర్ ఆఫర్ ను ఈనెల 2వ తేదీ నుండి పొడిగించడమైనదని ఆప్కో డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ టి. జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీటితోపాటు 1o1 ఆఫర్, 30 శాతం ఆఫర్లు కూడా ఉన్నాయని, ఈ సదవకాశమును చేనేత వస్త్ర ప్రియులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


# సంపాదకీయం

## తర్జనభర్జనలు

"అబద్ధమాడినా అతికినట్టుండాలి" అంటారు పెద్దలు. కానీ ఈ తర్కాన్ని కూడా విస్మరించి అబద్ధాలు వల్లించడం బీజేపీ పెద్దలకే చెల్లుతోంది! మహమ్మారి కరోనా విజృంభణ నేపథ్యంలో దేశవ్యాప్త లాక్‌డౌన్ విధించడం ద్వారా ప్రధాని మోడీ 130కోట్ల ప్రజల ప్రాణాలను కాపాడారని సెలవిస్తున్నారు బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా..!! అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు కరోనాను ఎలా ఎదుర్కోవాలా? అని తర్జనభర్జనలు పడుతున్న తరుణంలో మోడీ తన ఈ చర్యద్వారా ప్రపంచానికే మార్గదర్శనం చేసారని గొప్పలు పోతున్నారు. మరి ఇదే నిజమైతే, నేడు భారతదేశం ప్రపంచంలోనే రెండవ అత్యధిక కరోనా ప్రభావిత దేశంగా ఆవిర్భవించడం అబద్ధమా? ప్రభుత్వం వెల్లడిస్తున్న కరోనా గణాంకాలన్నీ గాలి మాటలా? ఏది నిజం? ఏది అబద్ధం? అన్నింటికీ మించి "లాక్‌డౌన్" అనే విధానాన్నేదో మోడీగారే కనిపెట్టినట్టు చెప్పుకోవడం మరీ విడ్డూరంగా ఉంది! అప్పటికే చైనాతో మొదలై ప్రపంచమంతా అనుసరిస్తున్న విధానాన్ని కాస్తా అశాస్త్రీయంగా మార్చి, అనాలోచితంగా అమలు పరచి, అసంఖ్యాకులైన వలస కార్మికుల జీవితాలను రోడ్డున పడేసి, ఇటు కరోనా వ్యాప్తినీ అటు ఆర్థిక పతనాన్ని మరింత జటిలం చేసిన నేతలు.. తామే ఈ ప్రపంచానికి మార్గదర్శకులమని చెప్పుకోవడం 130కోట్ల మందిని వంచించడమే అవుతుందిగానీ కాపాడటమెలా అవుతుందో వారికే తెలియాలి..! ప్రభుత్వమే చెపుతున్న లెక్కల ప్రకారం నేటికి దేశంలో కరోనా కేసుల సంఖ్య 42,84,103. అంటే బ్రెజిల్‌ను దాటి అమెరికా తరువాత స్థానానికి చేరుకున్నాం. పరిస్థితి తీవ్రత చూస్తుంటే అమెరికానూ దాటి మోస్ట్ ఎఫెక్టెడ్ కంట్రీగా మొదటి స్థానానికి చేరేరోజు ఎంతో దూరంలో లేదని స్పష్టంగానే కనిపిస్తోంది. దేశంలో గతవారం రోజుల్లో (ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు) నమోదైన కరోనా కేసులు దాదాపు 6లక్షలు..!! అంతకు క్రితం వారంతో పోలిస్తే 13శాతం పెరిగాయి. అంతకు క్రితం వారం కూడా దానికి ముందువారంతో పోలిస్తే 13శాతం పెరగడం గమనార్హం. అంటే కేవలం ఈ రెండు వారాల్లోనే 26శాతం కేసులు పెరిగాయని స్పష్టమవుతోంది. మరోవైపు వరుసగా రెండోరోజూ 90వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. గడిచిన 24గంటల్లో (సోమవారం) 90,802 మంది వైరస్ బారిన పడ్డారనీ, 1,016 మంది మృతి చెందారనీ కేంద్ర ఆరోగ్యశాఖ స్వయంగా ప్రకటించింది. దీనిని బట్టి ఇప్పటికే రోజువారీ కొత్త కేసుల నమోదులో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న దేశం, మొత్తం కరోనా కేసుల్లోనూ అగ్రస్థానానికి చేరుకోవడానికి ఎంతో సమయం పట్టదని ప్రభుత్వ గణాంకాలే హెచ్చరిస్తున్నాయి. మన అధికారపార్టీ పెద్దలేమో కరోనా కట్టడిలో మనం ప్రపంచానికే ఆదర్శమని జబ్బలు చరచుకుంటున్నారు..! ఇది ఎంతటి నయవంచన..!? బీజేపీ అధ్యక్షులు చెప్పింది నిజమే అయితే దేశం ఈ స్థితికి దిగజారేదా..? నిజానికి తమ అనాలోచితమైన, అశాస్త్రీయమైన లాక్‌డౌన్ విధింపు మూలంగా మరిన్ని అనరన్థాలను కొనితేవడం తప్ప కరోనా నివారణకు మోడీ ప్రభుత్వం చేసిందేమిటి? కనీసం లాక్‌డౌన్ కాలాన్ని వైద్యరంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగించుకోవాలన్న ముందుచూపు కూడా కరువైంది వీరికి. ఆత్మనిర్భర్ భారత్ వంటి ఆకర్షణీయమైన మాటలతో ప్రజల్ని మాయచేసి.. ఈ ఆపత్కాలంలోనూ కలవారి సేవలోనే తలమునకలవడం తప్ప, అసంఖ్యాకులైన కష్టజీవులకు ఈ ప్రభుత్వం ఇచ్చిన భరోసా ఏమైనా ఉందా..? 130 కోట్ల మందిని ఎవరి కర్మకు వారిని వదిలేసి ప్రభుత్వ ఆస్తుల్ని ప్రయివేటు దొరలకు దోచిపెట్టడం తప్ప కోవిడ్ ఉధృతిని నివారించడానికి చేపట్టిన నిర్దిష్టమైన ప్రణాళికంటూ ఏదైనా ఉందా? పైగా ఈ నిష్క్రియకు తోడు నిరర్థకమైన చిట్కాలతో కాలాన్ని కరిగించారేగానీ 130 కోట్ల మంది ప్రాణాల్ని కాపాడే నిబద్ధతను ప్రదర్శించింది ఎక్కడీ చివరకు ప్రయివేటు ఆస్పత్రుల దోపిడీ, నిర్లక్ష్యం, అమానవీయ చర్యలనైనా నివారించలేకపోయారు. కరోనా చికిత్స పేరిట జరుగుతున్న అశాస్త్రీయ ప్రచారాలను కూడా అడ్డుకోలేకపోగా మరింత ఆజ్యం పోసారు. ఇప్పటికే పారదర్శకతకీ, శాస్త్రీయతకీ చోటులేని ఏలివారి పాలనా వైఫల్యాల ఫలితంగా ప్రజాజీవితం మున్నెన్నడూ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకూ అధఃపాతాళానికి దిగజారుతోంది. దీనిని మరింత ప్రభావితం చేస్తూ కరోనా విపత్తు నానాటికీ పెరుగుతున్నప్పటికీ మన నేతల ఆలోచనా తీరు మాత్రం మారడం లేదు.

# భరత్వాజుని ఆతిథ్యం

(నిన్నటి తరువాయి)



దక్షిణదిక్కుగా నడవసాగారు. సూర్యాస్తమయ సమయానికి ఓ మర్రిచెట్టు నీడకి చేరుకున్నారు. ఆకలి అన్నది సీత. ఆ మాట ఆమె అన డమే ఆలస్యం, రామలక్ష్మణులు వేటాడి, మృగాలను చంపి తీసుకుని వచ్చారు. వండిపెట్టింది సీత. ముగ్గురూ కడుపునిండుగా తిన్నారు. సూర్యునికి అర్ఘ్యాలిచ్చి, కూర్చున్నారు. లక్ష్మణుడు ఏదో ఆలో చిస్తున్నట్టుగా కనిపించాడు రాముడికి. "లక్ష్మణా"" అన్నయ్యా" తేరుకుని పలికాడు."జరిగింది జ్ఞాపకానికి తెచ్చుకుని బాధపడుతున్నావేమో! వద్దు. మరచిపో" అన్నాడు రాముడు. లక్ష్మణునితో పాటు ఎండిన ఆకుల్ని చెట్టు కింద మెత్తగా పరిచాడు."నువ్వు పడుకో సీతా" చెప్పాడు. సీత పడుకున్నది."నువ్వు కూడా పడుకో అన్నయ్యా" అన్నాడు లక్ష్మణుడు."ఓ తమ్ముడిగా ఈ అన్నను కాపాడాల్సిన బాధ్యత నీదైనప్పుడు, ఓ భర్తగా సీతను కాపాడాల్సిన బాధ్యత నాది కాదా? ఈ రోజు నుంచి ఇద్దరం మేల్కొనే ఉందాం." అన్నాడు రాముడు. ఇద్దరూ మేల్కొనేందుకు కాస్సేపు కథలు చెప్పుకున్నారు. మరి కాస్సేపు కబుర్లలో పడ్డారు. జరిగిన సంఘటనలన్నీ మాటల్లోకి వచ్చాయి. రాముని మనసు భారమైంది."తమ్ముడూ! మన వియోగ దుఃఖంతో తండ్రిగారింకా కోలుకుని ఉండరు. కైకమ్మ అయితే ఆనం దంగా ఉండి ఉంటుంది. అవునా?" అడిగాడు రాముడు. "అవును""భరతుడు బయల్దేరి ఉంటాడు. రాజ్యానికి అతను చేరుకుని ఉంటాడు. చేరుకుని ఉంటే ఈపాటికే కనీవినీ ఎరుగని ఘోరాలు జరిగే అవ కాశాలు ఉన్నాయి. రాజ్యకాంక్షతో కైకమ్మ తండ్రి గారి ప్రాణాలు తీసేసి ఉంటుంది." అన్నాడు రాముడు. భయంగా చూశాడు లక్ష్మణుడు. "ముసలివాడు, కామవశుడు, నిస్సహాయుడు... అలాంటి తండ్రిని కష్టాలు చుట్టుముట్టడం సహజం. అయితే కరుణించి కాపాడాల్సిన మనమేమో ఇంత దూరంలో ఉన్నాం. ఏమీ చెయ్యలేం. ఒకటి మాత్రం నిజం తమ్ముడూ! కామం చాలా కానిది. దానికి తండ్రిగారు బానిసైపోయారు. ఫలితంగా మనం ఇలా అడవుల పాలయ్యాం." అన్నాడు రాముడు. ఆ మాటలకు ఆశ్చర్యంగా అన్నను చూశాడు లక్ష్మణుడు. ఏ తండ్రి గౌరవాభిమానాలను కాపాడేందుకు రాజ్యాన్నీ, సర్వాన్నీ వదిలివేశాడో ఆ తండ్రి గురించి రాముడు తక్కువ చేసి మాట్లాడడాన్ని గమనించి, లక్ష్మణుడు విస్తుపోయాడు. ధర్మాన్ని విడిచిపెట్టమని తాను చెప్పాడు, కన్నతల్లి చెప్పింది, తండ్రీ, ప్రజలూ కూడా చెప్పారు. అయినా అప్పుడు వినలేదు రాముడు. గంగానదిని దాటే వరకూ స్థిరంగా గట్టిగానే ఉన్నాడు. ధర్మాన్ని అంటి పెట్టుకునే ఉన్నాడు. ఇప్పుడెందుకిలా మారిపోయాడు? అనుకున్నాడు లక్ష్మణుడు. అన్నయ్య తనలో తాను మాట్లాడుకుంటున్నాడు. ఆ ఆలోచనతోనే మనసు విప్పి మాట్లాడుతున్నాడు. దుఃఖానికి చలించడం, కోపతాపాలకు లోనుకావడం మానవసహజం. క్షణికావేశాలు ఎంతటి వారికైనా తప్పవు అనుకున్నాడు అంతలోనే. వింటూ కూర్చున్నాడు లక్ష్మణుడు."మన అన్నదమ్ముల్లో భరతుడు ఒక్కడే అదృష్టవంతుడయ్యా! రాజ్యాన్ని పాలిస్తూ, భార్యతో సుఖించగలిగే రాత అతనికే చెల్లింది. మహారాజుకి ఈ కైక ఎక్కడ దాపురించిందో... ఆమెతో మనందరి జీవితాలూ సర్వనాశనం అయిపోయాయి." అన్నాడు రాముడు. తల కొట్టుకున్నాడు. వారిస్తున్నట్టుగా లక్ష్మణుడు రాముని చేతిని పట్టుకున్నాడు."నాకెందుకో భయంగా ఉంది లక్ష్మణా! కైక ఎంతకైనా తెగిస్తుంది. నా మీది కోపంతో నా తల్లినీ, నీ తల్లిని కూడా ఆమె అంత మొందించే అవ కాశాలు లేకపోలేదు. నాతో పాటు నీకెందుకయ్యా ఈ బాధలు? అందుకని ఓ పని చెయ్యి.""చెప్పన్నయ్యా""నువ్వు ఇటునుంచి ఇటే అయోధ్యకు వెళ్ళిపో! నీ తల్లిని కాపాడుకో! అలాగే నా తల్లిని రక్షించమని నేను బతిమలాడినట్టుగా భరతునికి చెప్పు." కన్నీరు పెట్టుకున్నాడు రాముడు. "నేనేం కొడుకునయ్యా? కని పెంచిన తల్లిని సుఖపెట్టలేని వాణ్ణి. కనీసం కాపాడలేని వాణ్ణి. ఛీఛీ! ఏ తల్లీ నాలాంటి కొడుకును కనకూడదు.""ఊరుకో అన్నయ్యా" ఓదార్చ చూశాడు లక్ష్మణుడు."ధర్మానికి కట్టుబడి ఊరుకున్నానుగాని, లేకపోతే లక్ష్మణా! విల్లు అందుకుంటే అయోధ్యను నా సొంతం చేసుకోవడం ఎంతసేపు చెప్పు?" అడిగాడు రాముడు. లక్ష్మణుడు చూడకూడదనుకున్నాడో ఏమో! అటు తిరిగి కళ్ళు తుడుచుకున్నాడు. కాస్సేపు గడిచింది. ఆ కాస్సేపూ ఒక్కమాట కూడా మాట్లాడలేదు లక్ష్మణుడు. రాముడు నిమ్మళించాలి, అంతవరకూ మాట్లాడకూడదనుకున్నాడేమో! మాట్లాడలేదతను. రాముడు నిమ్మళించాడు. గుండె నిండుగా ఊపిరి తీసుకుని ఇటు తిరిగాడు. లక్ష్మణుణ్ణి చూశాడు. తనని ఎప్పుడైతే రాముడు చూశాడో అప్పుడు అతను కుదుటపడ్డాడని తెలుసుకోగలిగాడు లక్ష్మణుడు. అప్పుడిలా అన్నాడు.

(మిగతా రేపటి సంచికలో)

# చరిత్రలో సెప్టెంబర్ 12

## నేత్రవైద్య నిపుణుడు పెరుగు శివారెడ్డి జయంతి

ప్రపంచ నోటి ఆరోగ్య దినం

**1886 : ప్రఖ్యాత హిందుస్తానీ గాయకుడు సవాయి గంధర్వ జననం (మ.1952).**

**1920 : ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు పెరుగు శివారెడ్డి జననం (మ.2005).(చిత్రంలో)**

**1943 : ఆధునిక తెలుగు నిఘంటుకర్త రవ్వా శ్రీహరి జననం.**

**1972 : ఆంగ్ల నటుడు మరియు మార్షల్ ఆర్టిస్ట్ జాసన్ స్టాథమ్ జననం.**

**2009 : హరిత విప్లవ పితామహుడు నార్మన్ బోర్లాగ్ మరణం (జ.1914)**



పెరుగు శివారెడ్డి కర్నూలు జిల్లా దిన్నెదేవరపాడు గ్రామంలో 1920, సెప్టెంబరు 12 న జన్మించారు. ఈయన తండ్రిపేరు పి.హెచ్.రెడ్డి. (పెరుగు హుస్సేన్ రెడ్డి - దర్గా దగ్గర జన్మించటంతో ఈ పేరు పెట్టడం జరిగినది) . ఆయన 1946లో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఎం.బి.బి.యస్. (డాక్టరు) పట్టాని పొంది 1952లో నేత్రవైద్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.యస్. పట్టాని స్వీకరించారు. ప్రారంభ ఉద్యోగం మద్రాసు మెడికల్ సర్వీసెస్ లో అసిస్టెంట్ సర్జన్ (1949-53) ఆంధ్ర మెడికల్ కాలేజి, కె.జి (కింగ్ జార్జి) హాస్పిటల్, విశాఖపట్టణంలో ఆఫ్తాల్మోలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసిస్టెంట్ సర్జన్ గా (1953-56) పనిచేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్ (1958 - 61) సరోజినీ ఐ హాస్పటల్ ఆహ్వానం మీద అక్కడ సూపరిండెంట్ గా, అఫ్తాల్మాలజీ ప్రొఫెసర్ గా పదవీ బాధ్యతలు నిర్వహిచ్చారు. 1961-75 తర్వాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో చేరారు. అప్తాల్మాలజీ డైరక్టరుగా (1978-81) పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్ కు ప్రొఫెసరుగా (1975 - 78) వ్యవహరించారు. గౌరవ పదవుల విషయంలో ఆయన అత్యున్నత స్థానాలకు ఎదిగాడు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారుగా, దేశ ప్రథమ పౌరుడి (రాష్ట్రపతి) కి గౌరవ నేత్ర చికిత్సకులుగా నియమితులయ్యారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ అఫ్తాల్మాలజీ విభాగానికి ఎమెరిటస్ ప్రొఫెసర్ గా, చైనా లోని సన్-యట్ సెన్ యూనివర్శిటీ ఆఫ్ మెడిసన్ సంస్థకు విజిటింగ్ ప్రొఫెసర్ గా రాణించారు. గుండెపోటుతో మరణించే వరకు ఆయన హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి డైరెక్టరుగా ఉన్నారు. అనేక దేశాలు పర్యటించారు. అందులో ధనిక దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు, పేద దేశాలు ఉన్నాయి. అమెరికా అకాడమీ ఆఫ్ ఆప్తల్మోలజీ వారు కొంతకాలం తమతో ఉండేందుకు ఆహ్వానించి, అపూర్వ గౌరవ మర్యాదలు అందించారు. అనేక దేశాల్లోని సన్నిహిత మిత్రులు తమ దేశాలు వచ్చి, స్థిరపడవలసినదిగా కోరారు. అమెరికాలోని మిత్రులయితే బలవంతం చేశారు కూడా. "ఇండియాలో ఏమి ఉంటావు? అమెరికాలో అయితే బాగా సంపాదించగలవు" అని ఒత్తిడి చేసినా ఈయన యిష్టపడలేదు. డాక్టర్ శివారెడ్డి భారతదేశంలో కూడా పలు గౌరవాలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అఫ్తాల్మోలాజికల్ అసోషియేషన్ అధ్యక్షులుబీ ఆల్ ఇండియా అఫ్తాల్మోజాలికల్ సొసైటీ అధ్యక్షులుబీ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాలజీ ఉపాధ్యక్షులుబీ స్థాపక సభ్యులుబీ అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ గౌరవ సభ్యులుబీ ఇండియన్ నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లయిండ్‌నెస్ గౌరవ సభ్యులుబీ ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ మొదలగు గౌరవ పదవులను నిర్వహించారు. మద్రాసు యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ (1946), ఆంధ్ర యూనివర్శిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (1952) పూర్తయిన తర్వాత కూడా మూడు దశాబ్దాల పాటు నేత్ర వైద్య చికిత్సను బోధించారు. పరిశోధనలు సల్పారు. 500 మందికి పైగా పోస్ట్ గ్రాడ్యుయేట్లకు శిక్షన అందించారు. ఈ రోజున దేశ, విదేశాలలో ఈయన శిష్యులు అఫ్తాల్మోజిక్ సర్జన్ లుగా అనేకమంది కీర్తి ప్రతిష్ఠలు పొందుతున్నారు. రాష్ట్రంలో అనేక గ్రామాలలో కాటరాక్ట్ సమస్యలతో బాధపడేవారున్నారని గ్రహించారు. ఈ రోజున ఉన్న విధంగా అన్ని ఊళ్లలో కంటి వైద్యులు అందుబాటులో లేరు. కంటివైద్యం చాలా సమస్యాత్మకంగా ఉండేది. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కంటి చూపే పోతుందని సమస్యలను అవగాహన చేసుకొని ఊరూరా క్యాంపులు నిర్వహించి ప్రజలను ఎడ్యుకేట్ చేశారు. ఆపరేషన్లు నిర్వహించారు. మన దేశంలో ఈ తరహాగా ఐ క్యాంపులు, నిర్వహించడం తొలిసారి. దాదాపు 500 క్యాంపులు, మూడు లక్షల కాటరేక్ట్ ఆపరేషన్లు చేశారు. సొంత డబ్బు చాలా ఖర్చు చేశారు. సెప్టెంబరు 6 వ తేదీన మంగళవారం నాడు గుండెపోటుతో మరణించారు.

# మానవత్వంలో దైవత్వం



దైవీయత (దివ్యత్వం) అన్నది ఒక దేవగుణ సంపద. దాని మూలగుణం ప్రకాశత్వం. 'వెలుగు' ప్రసరణ స్వభావాన్ని కలిగి, చుట్టూ ఉన్న ప్రపంచాల్ని మేల్కొలుపుతూ, ఇతర చైతన్యరూపాలకు కావలసిన శక్తినిస్తుంది. మానవపరంగా చెప్పాలంటే, 'వివేకాత్మక చిద్విభూతి' (భావశక్తి)యే 'దైవీయత'. అది మనలోని సహజభావ ప్రకాశం. అదే మూల దైవీయత. అంటే, దైవత్వంతో జీవించడం. ఈ 'భావ ప్రకాశత్వం' మనిషికి సాధ్యమా? ఎలా? జ్ఞానం, విజ్ఞత, నిత్యానిత్య వస్తువివేకం, దక్షత, కృతజ్ఞత, క్షమ, దయ, ప్రేమ.. వీటన్నిటిపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఒక సాధారణ మనిషిని బహుముఖమైన ఆ అద్భుత సదానంద స్థితిలోకి తీసుకెళ్లగల 'విశిష్ట లక్షణాలు' ఇవే. ఈ గుణాలు మనకు అంత తేలిగ్గా అబ్బేవి కావు. వీటిలో తొలుతది జ్ఞానం. ఆయా వస్తువులు, వ్యక్తుల స్వభావ ప్రభావాలను తెలుసుకొని, అంతటి ఔచిత్యంతో జీవించడంలోనే 'జ్ఞాననిష్ఠ' ఉంటుంది. విజ్ఞతతో జీవించడమూ సులభమేమీ కాదు. ఇది మనల్ని మన గమ్యం వైపే నడిపిస్తూ, ఎప్పటికీ దారి తప్పనీయదు. ఈ దశలోనే 'నిత్యానిత్య వస్తు వివేకాన్ని' ఆ మని షి అలవర్చుకోవాలి. అది 'ఏ వైభవాలూ, అహంకారాలూ ఆపలేని మరణస్థితిని సైతం ఎప్పుడూ ఎరుకలో నిలుపుకోగలగడం'. ఈ స్థాయి బృహత్ స్పృహతో జీవించడమంతా ఒక ఎత్తయితే.., భగవదాలంబనతో మెలగడం మరో ఎత్తు. తర్వాతి స్థితి 'దక్షత'ను కలిగి ఉండటం. అంటే, మన బహుముఖీన ధార్మిక బాధ్యతలను సంపూర్ణ నిష్ఠ, సమర్థతతో నిర్వహించడం. ఇదే సమయంలో కృతజ్ఞత స్వభా వం, క్షమా గుణాలను చూపాలి. అపకారాలు, అవమానాలకు కారకులైన వారిపట్ల క్రోధ ద్వేషాలు పెంచుకోకూడదు. వారి అజ్ఞానానికి జాలిపడుతూ, నిరాసక్తంగా ఉం డాలి. మనం చేసిన పొరపాట్లను తెలుసుకొని, మనస్ఫూర్తిగా సంబంధితులను క్షమాపణ కోరగలగాలి. ఈ దశలో 'దయా హృదయం' చాలా అవసరం. ఆర్తజీవుల వెతలను తీర్చడానికి శక్తివంచన లేకుండా సాయపడే మనసు ఉండాలి. ఈ అన్నిటితోపాటు 'ప్రేమ' తప్పనిసరి. జీవజాతులపట్ల ఆర్ద్రత, ఆత్మీయతలను చూపాలి. ఈ రకంగా 'దైవీయత'ను మన స్వభావంగా మార్చుకోవాలంటే ఆ మనిషి మరికొన్ని గుణాలను కూడా అలవరచుకోవలసి ఉంటుంది. అవి: శ్రవణం, మననం, నిధి ధ్యాసనం, సత్సాంగత్యం, దానం, సేవ, ప్రశంస, ధ్యానం. శ్రవణమంటే శాస్త్ర, ధార్మిక, నైతిక విషయాలపట్ల శ్రద్ధాభక్తులతో కూడిన మనసును కలిగి ఉండటం. తర్వాత దర్శనానుభవాలు, బోధనా నైపుణ్యం గల గురువును పొందాలి. పాత నిర్ణయాలను విడిచిపెట్టి, సవినయంగా గురుదేవుని బోధనలను వినాలి. 'పఠనం' వలె 'మననమూ' చాలా అవసరం. విన్నదాని గురించి 'చింతన' చేయాలి. అనేక కోణాలలో ఆలోచించాలి. సందేహాలకు సమాధానాలు, వివరణలు గురువు నుంచి పొందాలి. 'నిధి ధ్యాసనం' అంటే, తెలుసుకున్న విషయాలను ఆచరణ ద్వారా మన 'నిర్ణయాత్మక భావన'గా మలచుకోగలగడం. ఈ స్థితికి చేరుకున్నవారికి 'సత్సాంగత్యం' తప్పనిసరి. భజనలు, ప్రవచన శ్రవణాల వంటి సత్సంగాల ద్వారా, పఠన విచారణాది క్రియల ద్వారా పారమాత్మిక సత్యంతో మన అనుబంధాన్ని బలపరచుకోవాలి. 'దానం' ధనరూపంలోనైనా, వస్తురూపంలోనైనా ఉండవచ్చు. అభాగ్యులకు చేసే సహాయ సహకారాల్లో ప్రేమ, ఇష్టపూర్వకత ఉండాలి. 'సేవ' కూడా ఇలాంటిదే. మన చేతల నుంచి ఏ లబ్ధినీ ఆశించక, అవసరం ఉన్నవారికి తగిన తోడ్పాటును అందించాలి. మరి, మన 'ప్రశంస' ఎలా ఉండా లి? మతాది విశ్వాసాలకూ, పక్షపాతాలకూ అతీతంగా, ఎదుటివారిలో ఏ మంచి, గొప్పతనం కనిపించినా.. హృదయపూర్వకంగా మెచ్చుకొనేలా! శత్రువులోనైనా మంచితనపు పార్శ్వం కనిపించినప్పుడు మనస్ఫూర్తిగా అభినందించాలి. చివరగా, 'ధ్యాన సమాధి'తోనే దైవగుణ 'పరిపక్వత'ను సాధించగలం. మనసునూ, మాటనూ, దేహాన్నీ నిశ్చలంగా ఉంచడమే ధ్యానం.

## పసుపు, నిమ్మ, వాము డ్రింక్‌తో 'రోగనిరోధక శక్తి'



మామూలు రోజుల్లో ఎలా ఉన్నా కరోనా వ్యాప్తి సమయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా తీసుకునే ఆహారం మంచిదై ఉండాలి. దీంతో వచ్చే రోగనిరోధక శక్తితో కరోనా బారిన పడకుండా ఉండొచ్చు. ముఖ్యంగా పసుపు, నిమ్మకాయ, వాముతో తయారు చేసిన నీటిని తాగడం వల్ల కరోనా మాటే ఉండదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంతేకాదు దీంతో బరువు కూడా తగ్గొచ్చు అంటున్నారు. మరి టర్కెరిమ్-అజ్వైన్-లెమన్ వాటర్ ఎలా చేయాలి. దాని ప్రయోజనాలేంటో తెలుసుకోండి. ఒక పాత్ర తీసుకొని అందులో గ్లాస్ నీరు పోయాలి. ఇప్పుడు అర టీస్పూన్ పసుపు, అర టీస్పూన్ వాము, అర టీస్పూన తురిమిన అల్లం వేసి బాగా కలుపాలి. ఈ మిశ్రమాన్ని బాగా ఉడికించాలి. ఇందులో చిటికెడు నిమ్మరసం వేసి 3 నిమిషాల పాటు ఉడికించాలి. సగం మిశ్రమం వచ్చేంత వరకు ఉంచి దించేయాలి. తర్వాత దీన్ని వడకట్టి తాగితే సరిపోతుంది. రుచికోసం కావాలంటే కొంచెం తేనె కూడా కలుపుకోవచ్చు. దీని గురించి ఒకసారి వైద్యులను అడిగి తెలుసుకుంటే మరింత మంచిది. పసుపు : జలుబు, దగ్గుతో వచ్చే బాధను తగ్గించడానికి సహాయపడుతుంది. పసుపులో కర్క్యుమిన్ సమృద్ధిగా ఉంటుంది. వాము : తిన్న ఆహారం సులువుగా జీర్ణం అవడానికి వాము ఉపయోగపడుతుంది. ఇది బరువు తగ్గడానికి బాగా ఉపయోగపడుతుంది. యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లం : అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి గ్యాస్ట్రిక్ సమస్యలకు అల్లం మంచి పరిష్కారం. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఫ్లూ, తలనొప్పి, గొంతు నొప్పులకు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. నిమ్మకాయ : బరువు తగ్గడానికి నిమ్మరసం భేష్‌గా పనిచేస్తుంది. ఇందులో విటమిన్ సి పుష్కలంగా దొరుకుతుంది. రోగనిరోధక శక్తిని పెంచేందుకు నిమ్మరసం సహాయం చేస్తుంది. తేనె : దగ్గును అణిచివేయడానికి తేనె పనిచేస్తుంది. యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇందులో ఎక్కువగా ఉన్నాయి.

## ప్రతిరోజూ బాదం తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది..!





కరోనా మహమ్మారి నుంచి తప్పించుకోవాలంటే రోగనిరోధక శక్తి పెంపొందించుకోవడం ఇప్పుడు అత్యంత అవసరం. డాక్టర్లు కూడా ఇమ్యూనిటీ పెంచే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో ప్రజలంతా ఇలాంటి ఆహారపదార్థాలను కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఎక్కువగా డ్రైఫ్రూట్స్‌కు డిమాండ్ పెరిగింది. అయితే, అన్ని డ్రైఫ్రూట్స్ కంటే బాదం రోగనిరోధక శక్తి పెంచడంలో ఎక్కువగా ఉపయోగపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. దీన్ని తీసుకుంటే తెల్లరక్తకణాల సామర్థ్యం పెరిగి ఇన్‌ఫెక్షన్ల బారినపడకుండా ఉంటారని చెబుతున్నారు. అందుకే దీన్ని ప్రతిరోజూ ఉదయం అల్పాహారంలో భాగం చేసుకోవాలంటున్నారు. బాదంలో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి కొవ్వును నియంత్రిస్తుంది. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా లభిస్తాయి. రోజూ బాదం తినడం వల్ల మలబద్దకం సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రతిరోజూ ఓ నాలుగైదు బాదం పప్పులు తింటే శరీరానికి కావాల్సిన పొటాషియం లభిస్తుంది. రక్తప్రసరణ సరిగా జరిగేలా బాదం సహకరిస్తుంది. తద్వారా గుండె సంబంధిత జబ్బులు రావు. ఇందులో ఐరన్ కూడా ఉంటుంది. మహిళల్లో రక్తహీనతను నివారిస్తుంది. బాదంలో మోనోసాచురేటెడ్, పాలీసాచురేటెడ్ కొవ్వులుంటాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి.

**చెవులు గోడకుండు!చెప్పెదరెందరో!**
**జగతిమూలమూల జరుగు వివిధ**
**విషయములను**
**తెలియు విషపు**
**చైనా గోడ**
**కంద్రు! భద్రమయ్య!**
**యందు వలన!**



- మల్లాది సోమేశ్వర శర్మ, 9603995769







- అబ్దుల్ కలాం

# 43 ఏళ్ల తర్వాత రజిని, కమల్ చిత్రం విడుదల..






లోక నాయకుడు కమల్ హాసన్, సూపర్ స్టార్ రజినీకాంత్, దివంగత స్టార్ హీరోయిన్ శ్రీదేవి కలిసి నటించిన సినిమా పదినారు వయదినలే. లెజెండరీ దర్శకుడు భారతీరాజా తెరకెక్కించిన ఈ చిత్రం సంచలన విజయం సాధించింది. 43 ఏళ్ల కింద అంటే 1977లో విడుదలైన ఈ తమిళ చిత్రం అప్పట్లో రికార్డులు తిరగరాసింది. ఇందులో రజినీకాంత్ ప్రతినాయకుడిగా నటించాడు. ఈ చిత్రం అప్పట్లో నాలుగు తమిళనాడు రాష్ట్ర పురస్కారాలను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడిగా కమల్ హాసన్.. ఉత్తమ దర్శకుడిగా భారతీరాజా.. ఉత్తమ సంగీత దర్శకుడిగా ఇళయరాజా.. ఉత్తమ నేపథ్య గాయనిగా ఎస్. జానకి ఈ పురస్కారాలు అందుకున్నారు. ఇదిలా ఉంటే ఉత్తమ గాయనిగా జానకి ఇదే సినిమాకు జాతీయ పురస్కారాన్ని.. ఫిలిం ఫేర్ అవార్డు కూడా సొంతం చేసుకోవడం గమనార్హం. తెలుగులో ఈ సినిమాను దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు 'పదహారేళ్ళ వయసు' పేరుతో రీమేక్ చేసాడు. ఇక్కడ కూడా శ్రీదేవి హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రంతోనే తెలుగులో సూపర్ స్టార్ అయిపోయింది శ్రీదేవి. తెలుగులో కమల్ పాత్రలో చంద్రమోహన్, రజినీ పాత్రలో మోహన్ బాబు నటించారు. ఇక్కడ కూడా సంచలన విజయాన్ని అందుకుంది ఈ చిత్రం. ఇప్పుడు తమిళ పదహారేళ్ల వయసు సినిమాను తెలుగులో డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో రీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్రానికి తెలుగులో 'నీకోసం నిరీక్షణ' అని టైటిల్ పెట్టారు. ఈ చిత్రాన్ని ఓటిటిలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సుప్రీమ్ అల్టిమేటీ క్రియేషన్స్ నిర్మాణ సంస్థ వెల్లడించింది. ఈ సందర్భంగా నిర్మాత బామా రాజ్ కణ్ణు మాట్లాడుతూ.. "అద్భుతమైన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు మళ్లీ మళ్లీ చూస్తారని నమ్ముతున్నాము.. ఈ మధ్యే ఆదిత్య మ్యూజిక్‌లో విడుదలైన 5 పాటలకు మంచి స్పందన వస్తుంది.. సుమారు 30 నిముషాల నిడివి దృశ్యాలను తెలుగు ప్రేక్షకుల అభిరుచిగా తగ్గట్లుగా మార్పులు చేసి మీ ముందుకు తీసుకువస్తున్నాం" అని తెలిపారు.

# రామ్ చరణ్‌తో సినిమాకు రాజమౌళి నో.. చిరంజీవి షాక్..



అదేంటి.. రామ్ చరణ్‌తో కలిసి ఇప్పటికే మగధీర లాంటి సెన్సేషనల్ సినిమా చేసాడు.. ఇప్పుడు మరోసారి కలిసి ట్రిపుల్ ఆర్ సినిమాకు పని చేస్తున్నారు.. అలాంటిది రాజమౌళి ఎప్పుడు రామ్ చరణ్ సినిమాకు నో చెప్పాడనుకుంటున్నారా..? ఇది జరిగి కూడా దాదాపు 14 ఏళ్లవుతుంది. అప్పట్లో రామ్ చరణ్ ఇండస్ట్రీకి రాకముందు ఆయన్ని పరిచయం చేయాలని దర్శకుల కోసం చిరంజీవి వెతుకుతున్న రోజులవి. అప్పటికే ఇండస్ట్రీలో వరస విజయాలతో దూసుకుపోతున్న రాజమౌళిపై చిరంజీవి కన్ను పడింది. తన కొడుకును పరిచయం చేసే బాధ్యత మీరు తీసుకోండని ఆయన్ని అడిగాడు కూడా మెగాస్టార్. చిరు ఇచ్చిన ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించాడంటారు రాజమౌళి. ఆ తర్వాత పూరీ జగన్నాథ్ సీన్‌లోకి వచ్చాడు. రామ్ చరణ్ ఎంట్రీకి సరిపోయే కథ సిద్ధం చేసాడు. అదే చిరుత.. ఈ సినిమా సంచలన విజయం సాధించకపోయినా కూడా రామ్ చరణ్ కెరీర్‌కు పర్ఫెక్ట్ పునాది వేసింది. అయితే రాజమౌళి కాదనడానికి కూడా కారణాలు లేకపోలేదు. రామ్ చరణ్ ఎలా ఉంటాడు.. ఎలా నటిస్తాడు.. అతడి ప్లస్ ఏంటి.. మైనస్ ఏంటి.. డాన్సులు చేస్తాడా చేయడా.. ఎమోషన్ పండిస్తాడా లేదా.. ఇలా ఏం తెలుసుకోకుండా తొలి సినిమా చేయడానికి రాజమౌళి వెనకడుగు వేసాడని ఇండస్ట్రీలో విశ్లేషకులు చెబుతున్న మాట. ఆ సమయంలో రిస్కీ తీసుకోవడం ఇష్టం లేక.. చిరుత చూసిన తర్వాత రెండో సినిమా తాను చేస్తానని చిరంజీవికి మాటిచ్చాడు రాజమౌళి. అన్నట్లుగానే చిరుత సినిమా తర్వాత మగధీర చేసి చరణ్ కెరీర్‌కు కావాల్సినంత గట్టి సౌధాన్ని నిర్మించాడు. చిరుత సినిమా చూసిన తర్వాత రాజమౌళికి రామ్ చరణ్ కోసం ఎలాంటి కథ సిద్ధం చేయాలనేది అర్థమైంది. అందుకే తొలి సినిమా ఆఫర్ ఇచ్చినా కూడా నో చెప్పాడు. ఒకవేళ నిజంగానే చరణ్ తొలి సినిమా రాజమౌళి చేసుంటే మగధీర లాంటి సినిమా మిస్ అయిపోయేవాళ్లు తెలుగు ప్రేక్షకులు. అయినా కూడా ఓ నటుడి బలాబలాలు తెలుసుకోకుండా అతడితో సినిమాకు రాజమౌళి అస్సలు కమిట్ అవ్వడు. రామ్ చరణ్ విషయంలో కూడా ఇదే జరిగిందంటారు కొందరు.

## ప్రభాస్ హీరోయిన్‌కు నో షూటింగ్స్...



కరోనా కారణంగా సినిమా షూటింగ్స్ ఎప్పుడు మొదలవుతాయో ఎవరూ చెప్పలేని పరిస్థితి. దాదాపు రెండున్నర నెలలుగా జనాలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఈ నెల ప్రారంభం నుంచి లాక్‌డౌన్ సడలింపులు ఇస్తున్నా.. షూటింగ్స్ ఎప్పుడు మొదలవుతాయో తెలియని పరిస్థితి. తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల నుంచి షూటింగ్‌లకు అనుమతివ్వడంతో... బాలీవుడ్ సినిమాల షూటింగ్స్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే నటి శ్రద్ధా కపూర్ తండ్రి, బాలీవుడ్ సీనియర్ నటుడు శక్తి కపూర్ మాత్రం తాజా పరిస్థితుల్లో తాను బయటకు వెళ్లాలని భావించడం లేదని తేల్చేశాడు. అంతేకాదు తన కూతురిని కూడా షూటింగ్స్‌కు పంపబోనని క్లారిటీ ఇచ్చాడు. మరి... శక్తి కపూర్ నిర్ణయానికి సాహో బ్యూటీ శ్రద్ధా కట్టుబడుతుందో లేదో చూడాలి.

## మాజీ ప్రియుడితో నో ప్రాబ్లం అంటున్న రష్మిక



కన్నడంలో రష్మిక హీరోయిన్‌గా రక్షిత్ శెట్టి హీరోగా వచ్చిన 'కిర్రాక్ పార్టీ' చిత్రం మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాతోనే రష్మికకు తెలుగులో కూడా ఆఫర్లు వచ్చాయి. కన్నడం.. తెలుగు చిత్రాల్లో ప్రస్తుతం రష్మిక బిజీ హీరోయిన్. ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నా కొద్ది ఈమెకు ఆఫర్లు మరింతగా పెరిగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఈమె ముందు కిర్రాక్ పార్టీ సీక్వెల్ ఆఫర్ ఉన్నట్లుగా తెలుస్తోంది. కిర్రాక్ పార్టీ సమయంలోనే రష్మిక ఇంకా రక్షిత్ శెట్టిలు ప్రేమలో పడ్డారు. ఇద్దరు కూడా పెళ్లికి సిద్దం అయ్యి నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. ఇంతలోనే ఏం జరిగిందో ఏమో కాని నిశ్చితార్థం క్యాన్సిల్ చేసుకుని బ్రేకప్ అయ్యారు. ప్రస్తుతం ఇద్దరు కూడా వారి వారి ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్నారు. తనకు సూపర్ హిట్ ఇచ్చిన కిర్రాక్ పార్టీ సినిమా సీక్వెల్ ను రక్షిత్ శెట్టి ఇటీవలే అధికారికంగా ప్రకటించాడు. అయితే హీరోయిన్ గా మాత్రం వేరే హీరోయిన్ నటించబోతుందని అన్నాడు. కిర్రాక్ పార్టీ మేకర్స్ మాత్రం హీరోయిన్ గా రష్మిక మందన్న అయితేనే బాగుంటుందని ఇద్దరి జోడీతోనే కిర్రాక్ పార్టీ సక్సెస్ అయ్యింది. సీక్వెల్ కూడా ఇద్దరు నటిస్తేనే బాగుంటుందని అనుకుంటున్నారు. అందుకే రష్మికను వాళ్లు ఒప్పించే ప్రయత్నం చేశారు. ఆమె దాదాపుగా ఓకే అన్నట్లుగా తెలుస్తోంది. రక్షిత్ తో నటించేందుకు తనకేం ప్రాబ్లం లేదని నటిగా అన్ని పాత్రలు చేయాలని అనుకుంటున్నాను. కనుక కిర్రాక్ పార్టీ సీక్వెల్ ను చేస్తానని సూచన ప్రాయంగా చెప్పేసిందట. ఇదే సమయంలో రక్షిత్ శెట్టిని కూడా ఒప్పించేందుకు మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. రక్షిత్ ఒప్పుకుంటే కిర్రాక్ పార్టీ కాంబో రిపీట్ కావడం కన్ఫర్మ్ అంటూ కన్నడ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

# సునీల్‌కు అదిరిపోయే షాక్ ఇచ్చిన బోయపాటి..?





హీరోగా సక్సెస్ కరువైపోవడంతో రెండేళ్లుగా మళ్లీ కమెడియన్ అయిపోయాడు సునీల్. అయితే రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత కూడా ఈయన కెరీర్ మలుపు తిప్పే పాత్ర మాత్రం ఇప్పటి వరకు పడలేదు. త్రివిక్రమ్ సినిమాలు చేసినా కూడా ముందు కామెడీ కనిపించడం లేదు. దాంతో సునీల్ కెరీర్ ప్రస్తుతం డల్‌గా సాగుతుంది. దానికితోడు డిస్కో రాజా లాంటి సినిమాల్లో విలన్‌గా కూడా నటించాడు సునీల్. అయినా కూడా బ్రేక్ రాలేదు. ప్రస్తుతం కలర్ ఫోటో సినిమాలో పూర్తిస్థాయి నెగిటివ్ రోల్ చేస్తున్నాడు ఈ కమెడియన్ కమ్ హీరో. ఇలాంటి సమయంలో సునీల్‌కు అదిరిపోయే ఆఫర్ ఒకటి వచ్చింది.. అదే బోయపాటి, బాలయ్య సినిమా. ఈ చిత్రంలో ముందు విలన్‌గా నటిస్తున్నాడనే వార్తలు వచ్చినా కూడా అది తప్పు.. కమెడియన్‌గానే నటిస్తున్నాడని వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఈ కారెక్టర్ కూడా ఎగిరిపోయిందని ప్రచారం జరుగుతుంది. దానికి కారణం క్వారంటైన్.. అదేంటి అనుకుంటున్నారా..? ఇక్కడే ఉంది అసలు ట్విస్ట్. లాక్‌డౌన్‌కు ముందుగానే ఈ చిత్ర షూటింగ్ కొన్ని రోజులు జరిగింది. అయితే అనుకోకుండా బ్రేక్ రావడంతో స్క్రిప్ట్ మరోసారి చూసుకున్నాడు బోయపాటి. ఎప్పటికప్పుడు మార్పులు చేయడానికి యిష్టపడే బోయపాటి.. ఆ మార్పుల్లో భాగంగానే సునీల్ కామెడీ ట్రాక్ మొత్తం ఎత్తేసాడని తెలుస్తుంది. సినిమాలో సునీల్ ట్రాక్ లేకపోయినా కూడా కథలో పెద్దగా మార్పులు కనిపించకపోవడంతో ఈ సీక్వెన్స్ అంతా తీసేసాడని వార్తలు వినిపిస్తున్నాయి. దాంతో మంచి పాత్ర పడుతుందనుకుంటే అదిరిపోయే షాక్ ఇచ్చాడు బోయపాటి శ్రీను. సునీల్ ప్రస్తుతం త్రివిక్రమ్, ఎన్టీఆర్ సినిమాలో నటించబోతున్నాడు. దాంతో పాటు మరికొన్ని సినిమాలున్నా కూడా కెరీర్ టర్న్ అయ్యే ఆఫర్ కోసం కళ్లు కాయలు కాచేలా చూస్తున్నాడు భీమవరం బుల్లోడు. మరి అది ఎప్పుడొస్తుందో చూడాలి.

# సినీ పక్కీలో హీరోయిన్ పెళ్లి



అంతా సినీ పక్కీలో కన్నడ హీరోయిన్ పెళ్లి జరిగిపోయింది. లాక్‌డౌన్ సమయంలో అత్యంత రహస్యంగా తన స్నేహితుడితో మూడు ముళ్లు వేయించుకుంది. బెంగళూరులోని శ్రీతిరుమలగిరి శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కన్నడ హీరోయిన్ మయూరి, తన స్నేహితుడితో కలిసి ఏడడుగులు నడిచారామె. నక్షత్ర అనే టీవీ సీరియల్‌తో నటిగా అరంగేట్రం చేసిన మయూరి 2015లో కృష్ణ లీలా అనే చిత్రంతో సినీ పరిశ్రమలోకి ప్రవేశించారు. ఆ తర్వాత అనేక సినిమాల్లో ఆమె నటించారు. చూడ చక్కని రూపవతైన మయూరి కన్నడ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, స్థానాన్ని, అభిమానులను సొంతం చేసుకున్నారు. తన స్నేహితుడైన అరుణ్‌ను అతికొద్ది మంది బంధువులు, మిత్రుల సమక్షంలో శుక్రవారం మయూరి వివాహ మాడారు. కన్నడలో సెలబ్రిటీ అయిన మయూరి పెళ్లి విషయం ఏ మాత్రం బయటకు రాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. తన పెళ్లి ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసేవరకు ఆమె పెళ్లి గురించి అభిమానులకు, సినిమావాళ్లకు తెలియదు. 'అవును నేను, ఆరుణ్ ఈ రోజు ఉదయం వివాహం చేసుకున్నాం. పదేళ్ల స్నేహానికి ఈరోజు అర్థవంతమైన ముగింపు లభించింది. మా పెళ్లికి సంబంధించిన మరింత సమాచారం త్వరలో చెబుతాను' అని ఇన్‌స్టాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మయూరి తన మెడలో అరుణ్ మూడు ముళ్లు వేస్తున్న వీడియోను షేర్ చేశారు. మూడు ముళ్ల అనంతరం మయూరి బుగ్గలు గిల్లుతూ ఉన్న ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఇలా ఉండగా మూడో కంటికి తెలియకుండా, గుట్టుచప్పుడుకాకుండా తమ అభిమాన హీరోయిన్ పెళ్లి చేసుకోవడంపై అబిమానులు కాస్త గుర్రుగా ఉన్నారు. కానీ కొత్త జంటకు శుభాకాంక్షలు చెప్పి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కన్నడ ఆర్టిస్టులు కూడా మయూరి–అరుణ్‌లకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# అడ్డుతెర తొలగించిన అందాల తార..



హీరోయిన్ పూనమ్ బజ్వా పేరు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. నవదీప్ హీరోగా తెరకెక్కిన 'మొదటి సినిమా' అనే సినిమాతో వెండితెర పై అరంగేట్రం చేసింది. తొలి సినిమా ఫ్లాప్ అవ్వడంతో బ్యూటీకి తెలుగులో కావాల్సినంత ఎంకరేజ్ మెంట్ లభించలేదు. దీంతో తమిళ కన్నడ మళయాళ ఇండస్ట్రీపై ఫోకస్ పెట్టి కెరీర్ కొనసాగిస్తుంది. కెరీర్ ప్రారంభించి దాదాపు దశాబ్దకాలం అవుతున్న పూనమ్ కు ఇప్పటి వరకు సరైన హిట్ పడలేదు. అల్లు అర్జున్ పరుగు మూవీ తర్వాత తెలుగనాట కనిపించడం మానేసిన ఈ ముద్దుగుమ్మ. తన అందంతో అభినయంతో ఎప్పటికప్పుడు అభిమానులను ఎంటర్టైన్ చేస్తూనే ఉంది. కానీ అందరు హీరోయిన్లలాగే పూనమ్ కూడా మొదట్లో పక్కింటి అమ్మాయిలా కనిపించింది. ఇక వరుస సినిమాలతో జోరుమీద ఉన్నప్పుడే గ్లామర్ పాత్రలు చేస్తూ.. అందాల ఆరబోత ప్రారంభించింది. కానీ ఎంత అందం గుప్పించినా అమ్మడికి తెలుగులో మాత్రం రాలేదు అనేది వాస్తవం. తమిళంలో ఫుల్ బిజీ అయిన తర్వాత అడపాదడపా కన్నడ మలయాళం సినిమాలలో కూడా మెరిసింది. ప్రస్తుతం పూనమ్ అందాలను ఫ్యాన్స్ బాగా మిస్ అవుతున్నారట. పూనమ్ మాత్రం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్ కి అందుబాటులో ఉండటానికే ట్రై చేస్తుంది. మతిపోయే ఫోటోషూట్లతో అదిరిపోయే రొమాంటిక్ ఫోజులతో విందు వడ్డిస్తూనే ఉంది. తాజాగా అమ్మడు బికినీ రేంజ్ పోజుతో దర్శనమిచ్చింది. అమాయకత్వంతో అలా నిలబడి అడ్డుగా ఉన్న క్లోత్ పక్కకి జరిపి ఒంపులన్నీ బయటపడేలా కెమెరా ఫోజిచ్చే సరికి అభిమానుల మతులు పోతున్నాయి. అధరాల నుండి పాదాల వరకు మొత్తం ప్రదర్శనకు నిలిపింది. పూనమ్ పోజు చూస్తుంటే బికినీకి కూడా సిద్దమే అని సంకేతం ఇస్తున్నట్లుగా అనిపిస్తుందని అభిమానులు భావిస్తున్నారు. చూడాలి మరి మళ్లీ ఈ అందాలతో తెలుగులో కనిపిస్తుందేమో!

# ఓటీటీ వద్దంటున్న స్టార్ హీరోయిన్



హాలీవుడ్‌లో గత రెండు సంవత్సరాల కాలంగా ఓటీటీ రిలీజ్ లు భారీగా ఉంటున్నాయి. ఇండియాలో ఓటీటీ మార్కెట్ విస్తరించేందుకు మరో రెండు మూడు సంవత్సరాలు పడుతుంది అనుకుంటున్న సమయంలో మహమ్మారి వైరస్ వచ్చి మొత్తం తారు మారు చేసింది. గత మూడు నెలలుగా థియేటర్లు ఓపెన్ లేక పోవడంతో ఓటీటీ రిలీజ్ కు చాలా సినిమాలు వెళ్తున్నాయి. మరో మూడు నెలల వరకు కూడా థియేటర్లు ఓపెన్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. మరిన్ని సినిమాలు ఓటీటీలో విడుదల అయ్యే అవకాశం ఉందంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఫిల్మ్ మేకర్స్ ఓటీటీ రిలీజ్ కు ఆసక్తి చూపిస్తుంటే కొందరు మాత్రం ఓటీటీని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే రెడీగా ఉన్న సినిమాలను ఓటీటీ వారు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తూ ఉండగా కొందరు ఫిల్మ్ మేకర్స్ సిద్దంగా లేరు. తాజాగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ పరిణితి చోప్రా ఒక ఇంటర్వ్యూలో ఓటీటీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసింది. నేను సాంప్రదాయ బద్దమైన పద్దతిలోనే సినిమాలు చూసేందుకు ఇష్టపడతాను. థియేటర్ కు వెళ్లి సినిమాలు చూసి ఆ అనుభూతిని ఎంజాయ్ చేస్తాను. సాంప్రదాయ పద్దత్కెన సినిమాలకు ఎప్పటికి అంతం ఉండదు. మనం అంతా కూడా థియేటర్లలో సినిమా చూపించేందుకు ఆసక్తి చూపించాల్సిన అవసరం ఉంది అంటూ పరిణితి చోప్రా చెప్పుకొచ్చింది.

# బాహుబలి' సాంగ్‌కి స్టెప్పులేసి దుమ్ములేపిన హా హా హాసిని...!





జెనీలియా డిసౌజా.. ఒకప్పుడు సౌత్ సినీ ఇండస్ట్రీలో ఓ వెలుగు వెలిగిన స్టార్ హీరోయిన్. పెళ్లి తర్వాత సినిమాలకు విరామం తీసుకున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో మాత్రం యాక్టీవ్ గా ఉంటోంది. తన భర్త రితేశ్ తో కలిసి చేసే ఫన్నీ వీడియోస్ ని షేర్ చేసుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో తాజాగా జెనీలియా చాలా రోజుల తర్వాత స్టెప్పులేసింది. 'బాహుబలి – ది బిగినింగ్' చిత్రంలోని 'మనోహరి' సాంగ్ కి డ్యాన్స్ చేసి అదరహో అనిపించింది మన హా హా హాసిని. 'బాహుబలి' సినిమాలో 'మనోహరి' సాంగ్ ఎంతగా హిట్ అయిందో అందరికి తెలిసిందే. ఈ సాంగ్ కి బాలీవుడ్ స్టార్స్ సైతం టిక్ టాక్ వీడియోలు చేసి అలరించారు. ఇప్పుడు జెనీలియా ఈ సాంగ్ కోసం విశాలమైన ప్రదేశంలో ఉన్న మెత్తటి మట్టిలో కాలు కదుపుతూ గాల్లోకి ఎగురుతూ స్టెప్పులేసి దుమ్ములేపింది. ఈ వీడియో ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన జెనీలియా 'హ్యాపీగా ఉన్నపుడు డ్యాన్స్ చేయండి' అంటూ క్యాప్షన్ పెట్టింది. ఇన్నాళ్లు లాక్ డౌన్ వలన ఇంటికే పరిమితమైన జెనీలియా ఇప్పుడు నిబంధనలు సడలించడంతో బయటకి వచ్చి ఎంజాయ్ చేస్తున్నట్లుంది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాగా జెనీలియా 'నువ్వేకావాలి' చిత్రాన్ని హిందీ రీమేక్ 'తుజే మేరీ కసమ్' సినిమాతో కెరీర్ స్టార్ట్ చేసింది. స్టార్ హీరోల సరసన నటించి పలు విజయవంతమైన చిత్రాలు తన ఖాతాలో వేసుకుంది. తెలుగుతో పాటు హిందీ తమిళ్ చిత్రాల్లో అల్లరి పిల్లగా.. క్యూట్ హీరోయిన్ గా నటించింది. 'బొమ్మరిల్లు' సినిమాతో హహ హాసిని అంటూ తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైపోయింది. ఇక 'సత్యం' 'సాంబ' 'ఆరెంజ్' 'సై' 'ఢీ' 'రెడీ' వంటి చాలా సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తన తొలి సినిమా హీరో రితేష్ దేశ్ముఖ్ ను 2012లో వివాహమాడి సినిమాలకు గుడ్ బై చెప్పేసింది ఈ ముద్దుగుమ్మ.

ఆమె చివరగా తెలుగులో చేసిన సినిమా 'నా ఇష్టం'. 11 ఏళ్ళ సినీ ప్రయాణంలో బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు ఎన్నో చిత్రాల్లో నటించిన జెనీలియా మళ్ళీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తోందని చాలా రోజులుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇంత వరకు ఆమె ఏ చిత్రంలోనూ నటించలేదు. కాకపోతే త్వరలోనే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తానని చెప్పుకొచ్చింది జెన్నీ.

# తిరుపతి, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు వార్తలు

## ప్రజలను వైరస్ బారి నుంచి కాపాడటమే లక్ష్యం



**చిత్తూరు, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ప్రైమరీ కాంట్రాక్టులు సెకండరీ కాంట్రాక్టుల గుర్తింపులో ఎటువంటి అలసత్వం వహించినా పరిస్థితి తీవ్రంగా మారుతుందని ప్రజలను అను ఈ వైరస్ బారి నుంచి కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా వైద్యాధికారి పెంచలయ్య అన్నారు. జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు నోడల్ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లతో జిల్లా వైద్య శాఖ అధికారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాజిటివ్ కేసులు వచ్చిన వారి కి సంబంధించి ప్రైమరీ సెకండరీ కాంట్రాక్టులను వీలైనంత తొందరలో గుర్తించాలని గుర్తించిన వెంటనే వారికి పరీక్షలు నిర్వహించి వారికి ఎవరికైనా పాజిటివ్ వస్తే వారిని ఆస్పత్రికి తరలించాలని కోవిడ్ పరీక్షలు నిర్వహించిన తర్వాత కోవిడ్ ఆస్పత్రులకు కానీ హోమ్ ఐసోలేషన్ కు కానీ అనుమతి ఇవ్వాలని అలా హోం ఐసోలేషన్ కు వెళ్లిన వారి ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని అని ఆయన అన్నారు. పాజిటివ్ కేసు వచ్చినవారికి సంబంధించి కాంట్రాక్టులను గుర్తించడంలో ఆలస్యం చేస్తే వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉన్నందున అలా వ్యాప్తి చెందకుండా ఉండాలంటే వారి కాంట్రాక్టులకు పరీక్షలు నిర్వహించడం చాలా ముఖ్యమని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ ఈ పరీక్షలు నిర్వహించేలా చూడాలని ఆయన అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య తోపాటు డి పి ఎమ్ ఒ శ్రీనివాస్ డి ఐ ఓ హనుమంతరావు డి పి పీఎంవో రమాదేవి పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకొని తిరుపతి అర్బన్ జిల్లాకు వచ్చిన పోలీస్ కానిస్టేబుల్స్



**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ఈ రోజు తిరుపతి అర్బన్ జిల్లాకు కొత్తగా శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన 40 16) మంది పోలీస్ కానిస్టేబుల్స్ తిరుపతి జిల్లాకు వచ్చినారు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు గౌరవనీయులైన తిరుపతి అర్బన్ జిల్లా యస్.పి శ్రీ ఏ.రమేష్ రెడ్డి ఐ.పి.యస్ గారు, కొత్త కానిస్టేబుల్స్‌తో పరిచయం చేసుకొని సమాజంలో నడుచుకోవలసిన జాగ్రత్తలపై, తీరుపై పలు చూచనలు వారికి చేసారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి గారు మాట్లాడుతూ మన జీవితంలో 10 మందికి సమాజసేవ చేయాలంటే పోలీస్ ఉద్యోగం రావడం మనం అదృష్టంగా భావించాలి. ఎందుకంటే దగ్గరుండి తక్షణమే సేవ చేయు భాగ్యం ఒక్క పోలీస్‌కే సాధ్యమని, మానవ సేవయే మాదవ సేవ, ముఖ్యంగా పోలీస్ కి సమయ పాలన, ఓర్పు చాలా అవసరమని అది లేకుంటే మనము ముందు అడుగు వేయలేమని, సెల్ఫ్ కాన్ఫిడెంట్ చాలా ముఖ్యమని, ఏ ప్రోబ్లమ్స్ వచ్చినా అధైర్య పడి పారి పోకుడదని, ధైర్యంగా నిలబడాలని, ముఖ్యంగా పొగడ్తలు చూసి మురిసిపోకూడదని, క్రమశిక్షణ చాలా అవసరం, మనది యునిఫాం సర్వీస్, మనం ఏ పని చేసినా ప్రజలు మనమల్ని గమనిస్తూ వుంటారు. ఈ సందర్భంగా యస్.బి డి.యస్.పి గంగయ్య, ఏ.ఆర్ డి.యస్.పి నంద కిషోర్, ఆర్.ఐ శ్రీనివాసులు, ఆర్.యస్.ఐ పుల్లన్న పాల్గొన్నారు.

## ఏసీబీ దర్యాప్తు వేగవంతం చేయాలి దోషులను కఠినంగా శిక్షించాలి




**నెల్లూరు, వార్తావళి, సెప్టెంబర్ 11 :** అంతర్వేది దేవస్థానంలో రథాన్ని దహనం చేసిన ఘటనలను ఏసీబీ అధికారులు వేగవంతంగా దర్యాప్తు జరిపి అందుకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలంటూ శుక్రవారం ఉదయగిరి లోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, జనసేన కార్యకర్తలు తమ నిరసన వ్యక్తం చేశారు. దేవాలయాలను హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హిందూ ధర్మాన్ని కాలరాసే విధంగా ఉందని ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికి 15 సంఘటనలు జరిగినా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం తాసిల్దార్ హరనాథ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల రోశయ్య యాదవ్, నారాయణ రెడ్డి, సిద్దారెడ్డి, మాధవ రెడ్డి, అయితా సురేష్ జనసేన కార్యకర్త సురేందర్ రెడ్డి, గట్టి బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆక్సిజన్ సిలిండర్ వితరణ




**రైల్వే కోడూరు, వార్తావళి, సెప్టెంబర్ 11 :** కడప జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవా రిపల్లి మండల పరిధిలోని ముక్కవారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రాజంపేట పార్లమెంటరీ సభ్యుడు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైసీపీ యువనేత తల్లెం భరత్ కుమార్ రెడ్డి ప్రభుత్వ వైద్య రాలు డాక్టర్ శ్రీదేవి మరియు వైద్య సిబ్బందికి ఆక్సిజన్ సి లిండర్ అందజేయడం జరిగింది.ఆశా వర్కర్లకు ఫేషియల్ మాస్క్ లు అలాగే ఆసుపత్రిలో ఉన్న బాలింతలకు మరియు గర్భిణీ స్త్రీలకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి యువనేత భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు రాజంపేట పార్లమెంటరీ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు ఓబులవారిపల్లి మండల గ్రామ ప్రజల తరపున నుండి అలాగే వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల నుండి మొదటగా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మిథున్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ముక్కవారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర సేవలలో భాగం గా ఆక్సిజన్ సిలిండర్ అందజేయడం జరి గిందని, అలాగే ఆశా వర్కర్లకు ఫేషియల్ మా స్కులు, ఆస్పత్రిలో ఉన్న బాలింతలకు, గర్భవతులకు బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ, మిథున్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్ర మాలు చేసి, ప్రజల మన్ననలు పొందారు అని, మరెన్నో పదవులు అధిరోహించాలని,ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవా లని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం సుమంత్ రెడ్డి,లక్ష్మయ్య, రమణ, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, నాగేందర్ రెడ్డి పవన్, ప్రవీణ్, సాయి, ఈశ్వరయ్య,చంద్ర,రమేష్,విష్ణు మరియు వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



రావణాపల్లి రైతు భరోసా కేంద్రంలో వైస్సార్ ఆసరా ప్రారంభించిన గ్రామ వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ కొల్లు సత్యనారాయణ, అల్లు రాజుబాబు, కొల్లు అప్పలనాయుడు కిలపర్తి పెద్దిరాజు, సచివాలయం సిబ్బంది, ఎస్‌హెచ్‌జి గ్రూప్ లీడర్స్ పాల్గొన్నారు. **– వార్తావళి, రావణాపల్లి**

## జేఎన్‌టీయూలో జవాబుపత్రాల మాయాజాలం

### ముగ్గురు విద్యార్థుల నుంచి రూ.3.2 లక్షల వసూలు

**కాకినాడ, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ఇంజినీరింగ్ విద్యార్థుల జవాబుపత్రా లను మార్చేసి వాళ్లను ఉత్తీర్ణులను చేసేందుకు వారినుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. జేఎన్టీయూ కాకినాడ కేంద్రంగా జరిగిన ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదుచేశారు. విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు 2019లో బీటెక్ నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు రాశారు. వారి జవాబుపత్రాలు మార్చి ఉత్తీర్ణులను చేసేందుకు శ్రీకాకుళం జిల్లా శివాని ఇంజినీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న రామ్మోహనరావు వారి నుంచి సుమారు రూ.3.20 లక్షలు వసూలు చేశారు. విజయనగరం నుంచి పరీక్ష జవాబు పత్రాలు లారీలో తీసుకువెళ్తున్నప్పుడు జేఎన్‌టీయూకేలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, రూట్ ఇన్‌ఛార్జి, వాహనం యజమాని సహకరించారని కాకినాడ గ్రామీణం సర్పవరం సీఐ గోవిందరాజులు గురువారం తెలిపారు. దీనిపై జేఎన్‌టీయూ ఒక విచారణ కమిటీని నియమించింది. కమిటీ నివేదిక ఆధారంగా ఆగస్టు 29న జేఎన్‌టీయూ కాకినాడ రిజిస్ట్రార్ సీహెచ్ సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రామ్మోహనరావు, ముగ్గురు విద్యార్థులు, ముగ్గురు ఉద్యోగులు, లారీ యజమానిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గోవిందరాజు తెలిపారు.

## కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



**సిహెచ్ నాగపురం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** సిహెచ్ నాగపురం గ్రామంలో మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోవిడ్ నిబంధనలను విధిగా పాటిస్తూ... ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలతో పాటు మరింత ఎక్కువగా అన్ని గ్రామాల్లో పర్యటించే విధంగా రూపకల్పన చేసుకోవాలి. దాంతో పాటు స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వినూత్నంగా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలందరిలో ముఖ్యంగా మహిళలు, డ్వాక్రా సంఘాల సభ్యుల్లో అవగాహన పెంచేలా... ఈ పథకం ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో వచ్చే అనూహ్యమైన మార్పును వివరిస్తూ... ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులను చేస్తూ... మహిళా పక్షపాతిగా ఇన్ని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీ మరియు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యలమంచిలి రఘురామ్ వైసీపీ నాయకులు డ్వాక్రా మహిళలు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలలో మరో ముందడుగు




**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** స్వయం సహాయక సం ఘాల అక్క చెల్లెమ్మలకు వరం 'వైఎస్సార్ ఆసరా' సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తున్న గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగ న్మోహన్ రెడ్డి శుక్రవారం తాడేపల్లి ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయం నుం డి' వైయస్సార్ ఆసరా' పథకంను వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా ప్రారంభించడంలో భాగంగా గౌ.రాష్ట్ర ము ఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రసంగిస్తూన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం నుండి గౌ. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ మాత్యులు కె. నారాయణ స్వామి, గౌ.తి రుపతి,సత్యవేడు శాసన సభ్యులు భూమన కరుణా కర్ రెడ్డి ,ఆదిమూలం,జిల్లా కలెక్టర్ డా. నారాయణ భరత్ గుప్తా, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ గిరీష పి.ఎస్.,జిల్లా జాయింట్ కలె క్టర్ (సంక్షేమం)వి.ఆర్.చంద్ర మౌళి, అదనపు కమిషనర్ హరిత, డిఆర్డీఏ, మెప్మా పీడీలు తులసి, జ్యోతి, సంబంధింత అధికారులు, లబ్ధిదారులైన మహిళలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆసరా మహిళలకు వరం లాంటిది

### కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 11 :** వైఎస్ఆర్ ఆసరా మహిళలకు వరం లాంటిదని, డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి. అంజాద్బాష పేర్కొన్నారు. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి వర్యులు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని గొప్ప నేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తూ ఒక దృఢసంకల్పంతో ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి వరులకు మహిళా లోకం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఆయన తన సుదీర్ఘ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలు గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందరినీ ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ ఆసరా కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళల రుణాలు నాలుగు విడతల్లో మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లవన్న, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, 31వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, వైఎస్ఆర్ సీపీ నాయకులు దాసరి శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు గోడల మధ్య విద్యకు బ్రేక్



జాతీయ నూతన విద్యావిధానం కింద ఎర్లీ ఛైల్డ్ హుడ్ కేర్ విద్యావిధానాన్ని తాము అమలు చేయబోతున్నామని ప్రధాని మోడీ అన్నారు. ప్రైవేటు స్కూళ్లకు మాత్రమే పరిమితమైన ప్రీ స్కూల్ విద్యను దేశం నలుమూలల గ్రామాలకు చేర వేస్తున్నామని చెప్పారు. జాతీయ విద్యావిధానం ద్వారా ఫౌండేషన్ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. లెర్న్ టు రీడ్ రీడ్ టు లెర్న్ అనే లక్ష్యంగా తాము ఈ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా మూడో తరగతి చదువును పూర్తి చేసుకునే ప్రతి విద్యార్థీ.. ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీని అభ్యసించేలా చేస్తామని సిలబస్ తగ్గిస్తున్నామని అన్నారు. అలాంటి విద్యార్థి.. భవిష్యత్తులో పాఠ్యాంశాలను త్వరితగతిన అభ్యసించగలరని చెప్పారు. శుక్రవారం ఉదయం ఆయన జాతీయ విద్యావిధానంపై జాతిని ఉద్దేశించి మాట్లాడారు. బేసిక్ గణితాన్ని నేర్పించడానికి ప్రాధాన్యత ఇస్తామనీ అన్నారు. నాలుగు గోడల మధ్య విద్యాను అభ్యసించే విధానానికి కాలం చెల్లిందని మోడీ చెప్పారు. నాలుగు గోడల నుంచి బయటికి వచ్చి బాహ్య ప్రపంచంలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దీనికి ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ బాల్యాన్ని నరేంద్ర మోడీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. జపాన్ లో షిన్రిన్ యోకో అనే విధానాన్ని అనుసరిస్తున్నారని అడవులు పర్యావరణం మధ్య జపాన్ లో విద్యార్థులకు చదువును బోధిస్తున్నారని మోడీ చెప్పారు. దీనివల్ల పిల్లల్లో బాల్యం నుంచే పర్యావరణం పట్ల మక్కువ పెరుగుతుందని పిల్లల్లో సృజనాత్మకత మెరుగుపడుతుందని ప్రకృతి ఒకరకమైన అనుబంధం ఏర్పడుతుందని ప్రధాని తెలిపారు. తరగతి గదిలో రైలింజన్ గురించి బోధించడం కంటే.. పక్కనే ఉన్న రైల్వే స్టేషన్ కు వెళ్లి దాని గురించి ప్రాక్టికల్ గా అద్భుత ఫలితాలు ఇస్తుందని దీన్ని తాను బలంగా విశ్వసిస్తున్నానని మోడీ చెప్పారు. చాలామంది ఉపాధ్యాయులు పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నారని అన్ని చోట్లా అలా ఉండట్లేదని అన్నారు. ప్రాక్టికల్ నాలెడ్జికి విద్యార్థులు దూరమౌతున్నారని ఆ కొరతను తీర్చబోతున్నామని చెప్పారు.

## మహిళల జీవితాలు బాగు చేయడమే జగనన్న కర్తవ్యం

### రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి



**రాజంపేట, వార్తవళి, సెప్టెంబర్ 11:** మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే జగనన్న లక్ష్యమని రాజంపేట శాసన సభ్యులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి అన్నారు.రాజంపేట మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు మరియు రాజంపేట పట్టణంలోని మునిసిపల్ ఆఫీస్ నందు మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమాల్లో అయన పాల్గొన్నారు.ఈ సంద్భంగా అయన మాట్లాడుతూ పాదయాత్రలో మహిళా సంఘాలకు ఇచ్చిన హామీని జగనన్న ఇప్పుడు నిలబెట్టుకున్నారని అన్నారు,పెద్దలు ,మేధావుల సలహాతో నవరత్నాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్నారని,అయన పాలన నిరంతరాయంగా 20 ఏండ్లు కొనసాగాలని మీరందరు ఆశీర్వదించాలన్నారు.మీ జీవితాలు బాగు చేయడమే మా ముందున్న కర్తవ్యం అన్నారు .రాజంపేట నియోజక వర్గంలోని 3619 గ్రామీణ స్వయం మహిళా సంఘాలకు వైస్సార్ ఆసరా ద్వారా 32 కోట్ల 41 లక్షల రూపాయల చెక్కును,అలాగే రాజంపేట మండలంలోని 723 గ్రామీణ స్వయం మహిళా సంఘాలకు 5 కోట్ల 92 లక్షల రూపాయల చెక్కును మరియు రాజంపేట పట్టణంలోని మునిసిపల్ ఆఫీస్ నందు జరిగిన కార్యక్రమంలో రాజంపేట పట్టణంలోని 4313 మంది మెప్మాసంఘ సభ్యులకు 16 కోట్ల 55 లక్షల 90 వేల రూపాయల చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట మాజీ శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,పోలా శ్రీనివాసులు రెడ్డి,మునిసిపల్ కమీషనర్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాధ్,ఆకేపాటి మురళి రెడ్డి,మాజీ డిప్యూటీ కలెక్టర్ ఈశ్వరయ్య, మిరియాల సురేఖ,రాజంపేట ఎంపిడిఓ రెడ్డయ్య,డ్వాక్రా ఏ పీ ఎం నిరంజన్ కుమార్,సయ్యద్ ముజఫర్ అహ్మద్ , రాజంపేట ప్రభుత్వ అధికారులు డ్వాక్రా మహిళలు,రాజంపేట మండల నాయకులు పాల్గొన్నారు.

## కరోనాను సమర్థవంతంగా కట్టడి చేయగలిగాం : ట్రంప్ !

కరోనా మహమ్మారి వ్యాప్తిని అమెరికా సమర్థవంతంగా కట్టడి చేయగలిగిందని అధినేత ట్రంప్ అన్నారు. యూరోపియన్ దేశాలతో పోలిస్తే అగ్రరాజ్యంలో 50 శాతం తక్కువ కరోనా మరణాలు నమోదయ్యాయని తెలిపారు. జూలై నాటికి కరోనా వైరస్ కేసులు 44 శాతం మేర తగ్గాయని ప్రాణాలను పణంగా పెట్టి ప్రాణాంతక వైరస్ పై పోరాడుతున్న ప్రతీ ఒక్కరు తమకు గర్వకారణం అన్నారు. దేశవ్యాప్తంగా గతంలో కంటే కరోనా రికవరీ రేటు బాగా పెరిగిందని దేశంలో మహమ్మారి సంక్షోభం తుది దశకు చేరుకుంది అని తెలిపారు. కరోనా వ్యాక్సిన్లు అందుబాటు లోకి రాకపోయినా చాలా మంది కరోనాను జయిస్తున్న తీరు సానుకూల పరిణామమని తెలిపారు. కరోనా పరిస్థితులు లాక్ డౌన్ స్కూళ్లు కాలేజీల పునః ప్రారంభం యూఏఈ- ఇజ్రాయెల్ చారిత్రక ఒప్పందం తదితర అంశాల గురించి గురువారం విలేకరులతో మాట్లాడిన ట్రంప్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సురక్షిత వాతావరణం కల్పిస్తూ స్కూళ్లను తెరవాలను కుంటున్నాం. కరోనా వైరస్ చిన్నారులపై అంతగా ప్రభావం చూపదు. 28 ఏళ్ల కంటే తక్కువ వయస్సున వారిలో 0.2 శాతం కంటే తక్కువ కరోనా మరణాలు నమోదు అయ్యాయి. 20 కాలేజీల నుంచి ఇటీవల సేకరించిన డేటా ప్రకారం ఒక్కరంటే ఒక్క విద్యార్థికి కూడా కరోనా పాజిటివ్గా నిర్ధారణ కాలేదు. క్లాస్ రూం బోధనతో పోలిస్తే ఆన్ లైన్ క్లాసుల ద్వారా పాఠాలు చెప్పడం వల్ల పెద్దగా ఉపయోగం లేదని నేరుగా పాఠాలు చెప్పే ప్రక్రియను ఇది భర్తీ చేయలేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

# విశాఖ రూరల్

## అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** అనకాపల్లి లో మైనింగ్ అండ్ విజిలెన్స్ ఎ డీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి, ప్రకాష్ గారి ని ప్రజా సంఘాల ప్రతినిధులు , సిపిఎం నాయకులు,కలవడం జరిగింది అని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్నియాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు గారు మాట్లాడుతూ, నల్లరాయి క్వారీ అండ్ క్రషర్స్ ప్రభుత్వ నియమ నిబంధనలను అతిక్రమించి నిర్వహించడం వలన ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయలు ధనం పక్కదారి పడుతున్న దని , వాతావరణం కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు, సిపిఎం పార్టీ నాయకులు బాలకృష్ణ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో బగులువాడ, జంగల పాలెం, వెంకుపాలెం, తదితర చోట్ల అక్రమంగా నడుస్తున్న క్వారీలపై చర్యలు తీసుకోవాలని, అలాగే అనకాపల్లి మండలం రేబాక,శంకరం, గోపాలపురం గ్రామాలలో గల కొండలను అక్రమంగా తవ్వి ,గ్రావెల్ తరలింపు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము అని అన్నారు, జిల్లా గొర్రెలు మేకల పెంపకం దారుల సొసైటీ చైర్మన్ గంటా శ్రీరామ్,



మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏడీ గారు మూడు జిల్లాల మైనింగ్ అండ్ విజిలెన్స్ అధికారి ప్రతాపరెడ్డి గారి ని ఆదర్శంగా తీసుకుని బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో,వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు బుగిడి నూక అప్పారావు, యాదవ సంక్షేమ సంఘం నాయకులు పల్లా సత్య అప్పారావు,తదితరులు పాల్గొన్నారు

## చట్టవిరుద్ధ నిర్ణయాలు మీరు తీసుకుంటూ న్యాయ స్థానాలపై నిందలు వేయడం ఏమిటి

### ఎంఎల్‌సి బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** పేదల భూములు పంపిణీ విషయంలో ప్రభుత్వం చట్టవిరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటూ కోర్టుల చేత చీవాట్లు తింటూ తమ అసమర్థతను ప్రతిపక్షాలపై కోర్టులపై నెట్టాలని చూస్తున్నాయని శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రభుత్వంపై మండిపడ్డారు పేదలకు భూములు పంచే నెపంతో ప్రభుత్వం రాష్ట్రంలో అల్ల కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తుంది రాజధానిలో పేదలకు భూములు ఇస్తామంటూ కోర్టులకు వెళ్లారని ప్రతిపక్షాల సభ్యులపై రైతులపై నిందలు వేస్తూ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు ప్రతి దానిలో ప్రతిపక్షాలను న్యాయస్థానాలను బాధ్యులు చేస్తూ న్యాయస్థానాలను కూడా రాజకీయాల్లోకి లాగాలని ప్రభుత్వం చూస్తోందని జగదీష్ ఆరోపించారు పేదలకు భూములు పంచాలన్న చిత్త శుద్ధి ఉంటే 266 రోజులుగా ఆందోళన చేస్తున్న రాజధాని రైతుల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని నాగ జగదీష్ ప్రశ్నించారు మంత్రి కొడాలి నాని అమరావతిలో రాజధాని వద్దని చెప్పడం వెనుక కుట్ర కోణం ఉందని నాగ జగదీష్ అన్నారు పేదలకు భూములు ప%శీ%చవద్దని హైకోర్టు ఎక్కడ చెప్పలేదని ఒకటి రెండు ప్రాంతాల్లో పంచ వద్దని కోర్టులు చెబితే మిగిలిన ప్రాంతాల్లో భూముల ఎందుకు పంచ లేదని జగదీష్ ప్రశ్నించారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేదలకు కట్టించిన 6 లక్షల 15000 వేలు గృహాలు పేదలకు ఎందుకు పంచడం లేదని నాగ జగదీష్ అన్నారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి టిటిడి భూముల వివాదం అన్యమత ప్రచారం జరగడం చూస్తున్నామని జగదీష్ ఆరోపించారు అంతర్వేది బిట్రగుంట ఆలయం రథం దగ్ధం వంటి ఘటనలు పిఠాపురం లో ఒకేరోజు 43 దేవాలయాలపై దాడులు చేశారు అలాగే వివిధ మతాలకు చెందిన 20 దేవాలయాలపై దాడులు జరిగాయి ప్రభుత్వం మత క్రీడా ఆడాలని చూస్తుందని నాగ జగదీష్ విమర్శలు చేశారు.

## అక్క చెల్లెమ్మలకు నిజమైన పండుగ




**నర్సీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు ఈరోజు నిజమైన పండుగ రోజని, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభోత్సవ సభలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటతప్పని ముఖ్యమంత్రి అని కొనియాడారు. పాదయాత్రలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను వైయస్సార్ ఆసరా పథకం ద్వారా నిలబెట్టుకున్నారని అన్నారు. పాదయాత్రలో ప్రకటించిన నవరత్నాలను చాలా వరకు అమలు చేశారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 15 నెలల పాలనలోనే 90 శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం కనకారావు, ఎంపీడీవో జయ మాధురి, వెలుగు ఏ పీ డీ వరప్రసాద్ , మెప్మా మిషన్ మేనేజర్ పెంటకోట లలిత, నాలుగు మండలాల వెలుగు ఏపీఎం లు, ఆర్ పి లు, పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఒమ్మలి జగన్నాథ పురం సమీపంలో నాటుసారా తయారి ఊట ద్వంసం



**మాడుగుల, వార్తవళి, సెప్టెంబరు 11 :** మండలంలో వొమ్మలి జగన్నాథ పురం గ్రామ సమీపాల్లో నాటుసారా తయారీ బట్టీలపై స్థానిక ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 14 వందల లీటర్ల నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లపు ఊటను ద్వంసం చేశామని సీఐ బత్తుల జగధీశ్వ్రరావు తెలిపారు. ఈ దాడుల్లో వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రథాల భద్రతను పరిశీలించిన చోడవరం సిఐ



**మాడుగుల, వార్తవళి, సెప్టెంబరు 11 :** తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మి నర్శింహస్వామి రథం దగ్ధం కావడం ప్రభుత్వం ఈ సంఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించడంతో ఇలాంటి సంఘటనలు మరెక్కడా జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. విశాఖ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కరణం ఈశ్వరరావు శుక్రవారం సర్కిల్ పరిధిలో వివిధ దేవాలయాలకు చెందిన రథాల భద్రతలను పరిశీలించారు. మాడుగుల జగన్నాథస్వామి ఆలయం వద్ద రథం, చోడవరం శివాలయం, జగన్నాథస్వామి రథాలు, వడ్డాది వేంకటేశ్వరస్వామి, చీడికాడ వీరభద్రస్వామి రథాలు ఉన్న చోట్లకు సిఐ వెళ్లి ఆలయాల వద్ద సిసి కెమెరాలు రథాలకు కాంపౌండ్ హాలు, లైటింగ్ వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత ఆలయాల నిర్వాహకులు, ఈవోలకు సూచించారు. మాడుగుల జగన్నాథస్వామి రథ భద్రత కూడా పరిశీలించారు. సిఐ వెంట మాడుగుల జగన్నాథస్వామి ఆలయ ఈవో ఎస్.వి.ఎస్.మూర్తి, చైర్మన్ పొలిమేర చిన్నారావు, అర్చకులు ఉన్నారు.

## అక్కా చెల్లెమ్మలకు వైస్సార్ ఆసరా పథకం



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ముఖ్యమంత్రి వర్యులు వై.ఎన్.జగన్మోహాన్రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ ని మొదట విడతగా ఈరోజు మహిళల వ్యక్తిగత బ్యాంకు అకౌంట్ లో వేయడం జరుగుతుంది. స్థానిక శాసనసభ్యులు గుడివాడ. అమర్నాథ్ సూచన మేరకు జీవీఎంసీ 82 వ వార్డ్ స్థానిక విజయరామరాజు పేటలో సచివాలయం 2 మరియు ఏ ఎం సి కాలనీ లో సచివాలయం 4 లో పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి. జానకిరామరాజు డ్వాక్రా సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జానకిరామరాజు మాట్లాడుతూ ప్రతీ మహిళ తన సొంత కాళ్లపై నిలదొక్కుకోవాలని అందుకు ప్రభుత్వం అందిస్తున్న చేయూత,ఆసరా మరియు మిగిలిన పథకాలు అన్నీ ఉపయోగించుకోవాలని మహిళలు అందరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.పి లు (అ చ్యుత,దేవి,రమా), సచివాలయ సిబ్బంది, వార్డ్ వాలంటీర్లు మరియు స్థానిక నాయకులు ఆడారి.శ్రీనివాసరావు, దాడి.ఆది గణేష్, అల్లు.త్రినాద్, పలక.వాసు, ఉగ్గిన.శ్రీనివాసరావు, దొడ్డి.హరిబాబు మరియు డ్వాక్రా మహిళలు అందరూ పాల్గున్నారు..

## హిందూ నాయకులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలి

### బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పొతుగుంట రమేష్ నాయుడు




**రాజంపేట, వార్తవళి, సెప్టెంబర్ 11:** అంతర్వేది ఘటనలో పాల్గొన్న హిందూ నాయకులందరిపైన పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని కడప జిల్లా రాజంపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పోతుగుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. అంతర్వేది రథం దగ్ధం మరియు వరుసగా హిందూ దేవాలయాల పై దాడుల నేపథ్యంలో లిభారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం రాజంపేటలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందర నిరసన తెలిపి రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతపత్రం అందజేసారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా రాష్ట్రంలోని అన్ని దేవాలయాల పైన జరిగిన సంఘటనలపై సిబిఐ ద్వారా విచారణ జరిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఆధ్యక్షుడు నాగొతు రమేష్ నాయుడు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమ్మినేని విజయేంద్ర బాబు,జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు పి.నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు ఎం.వెంకట సుబ్బయ్య నాయుడు, పట్టణ ప్రదాన కార్యదర్శినాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి ఎం వేణుగోపాల్ నాయుడు,మండల ఉపాధ్యక్షుడు డాక్టర్ రేణు ప్రసాద్, ఏ.చంద్ర, శ్రీనివాసులు, మల్లికార్జున, జనసేన నాయకులు వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలోగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ భవన నిర్మాణం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ వెల్లడి



**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** జిల్లాలో ఏడాదిలోగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ భవన నిర్మాణం పూర్తికావాలని, ఇందుకు అన్ని క్రీడాసంఘాలు కలిసిరావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖామాత్యులు మరియు రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ భవన నిర్మాణ కార్యక్రమంపై ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య ప్రతినిధుల సమావేశం శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు కొదవలేదని, వాలీబాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ లలో రాణించిన జాతీయ క్రీడాకారులు ఎందరో ఉన్నారని అన్నారు. అయితే క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు ఇక్కడ తక్కువగా ఉన్నాయని, అందుకే జిల్లాలో కోడి రామ్మూర్తి స్టేడియం నిర్మాణపు పనులతో పాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ భవనం ఒకటి నిర్మించాలనేది తన తపన అని అన్నారు. భవన నిర్మాణానికి సుమారు కోటి రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయడం జరిగిందని, దాతలు, ప్రభుత్వ సహకారంతో వీలైనంత తొందరగా భవన నిర్మాణ పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి పి.సుందరరావు, శాసనసభ్యులు కంబాల జోగులు, విశ్వసరాయి కళావతి, డి.సి.సి.బి ఛైర్మన్ పాలవలస విక్రాంత్, దువ్వాడ శ్రీనివాస్, జిల్లా చీఫ్ కోచ్ బి.శ్రీనివాసకుమార్, జిల్లా పర్యాటక అధికారి యన్.నారాయణరావు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శిమ్మ రాజశేఖర్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరి కృష్ణ, జూడో అసోసియేషన్ అధ్యక్షులు మెంటాడ స్వరూప్, ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు చిట్టి నాగభూషణరావు, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సురిబాబు, టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా. చక్క నారాయణరావు, ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కొమర భాస్కరరావు, సాంబమూర్తి, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.రమణ, సాధు శ్రీను, కలగ శ్రీనివాస్ యాదవ్,ఎం.ఎస్.శేఖర్, కె.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధే ధ్యేయంగా "వైఎస్ఆర్ ఆసరా" పథకం



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 11 :** ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8.71లక్షల స్వయం సహాయక సంఘాల్లో ని 87లక్షల మంది అక్క చెల్లెమ్మల వారి అభివృద్ధే ధ్యేయంగా 4వాయిదాల్లో 27.168 కోట్లకు, నేడు తొలి విడతగా 6.792 అక్కచెల్లెళ్ళు ఖాతాలో జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం. ఇందులో బాగంగా 1 మరియు 5వ సచివాలయంలో సచివాలయ మరియు వాలెంటీర్లు ,ఆర్ పీ లు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో ముఖ్య అథిదిగా వై యస్ ఆర్ సీపీ యువజన అధ్యక్షుడు మరియు 83వ కార్పొరేట్ వార్డ్ పార్టీ ఇంచార్జ్ జాజుల రమేష్ పాల్గొనడం జరిగింది. జాజుల రమేష్ మాట్లాడుతూ ఇచ్చిన మాట కోసం వచ్చిన 15 నెలలలోనే 90% హామీలు నెరవేర్చిన దేశంలో మొదటి ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని. గత ప్రభుత్వం డ్వాక్రా అక్కచెల్లెళ్ళు ను పూర్తిగా మోసం చేసి 18.96% సంఘాలు నిర్వీర్యం అయిపోయి రద్దైన పరిస్థితి ఏర్పడింది, కాని జగనన్న 3658కిలో మీటర్ల పాదయాత్ర లో ఇచ్చిన హామీకీ ఈ రోజు వారి ఖాతాలో వేయడం తో పాటుగా ,అవి బ్యాంకు లు పాత బాకీ ల క్రింద జమ చేయకుండా వారికే నేరుగా చేరేలా ,డబ్బు ను వారు వారికి నచ్చిన విధంగా వాడుకోవచ్చుని లేక చిరు వ్యాపారం కోసం ఉపయోగిస్తే వారికి ఇతర బ్యాంకు ల ద్వారా మరింత సహయ సహకారాలు అందించడానికి కూడా బ్యాంకు లతో ప్రభుత్వం ఒప్పందం చేదుకుందనీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ లక్ష్మిదేవి పేట నాయకులు బుద్ధ బాస్కర్, పెంటారావు, గంటా సముద్రాలు, రేబాక ఇంద్ర, రాయవరపు జోగిరాజు, కొండూరు రవీంద్ర, సన్నిబాబు, కునిశెట్టి గణేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులుచేయాలి : సీపీఐ



**చోడవరం, వార్తావళి, సెప్టెంబర్ 11 :** మామిడిపాలెం-పాపయ్యపాలెం గ్రామాల వరుకు వెళ్ళే ప్రధాన రహదారి రోడ్డు పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరింది తక్షణమే మరమ్మతులు చేయాలని సీపీఐపార్టీనాయకులు చెల్లూరి.నాగరాజు డిమాండ్ చేశారు శుక్రవారంమండలంలోని మామిడిపాలెం గ్రామంలో గ్రామస్తులుతోకలిసి రోడ్డుపై నిరసన తెలిపారుఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రోడ్ల గోతులు వల్ల గర్భిణులు,వృద్ధులుఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట,వర్షాలు కురుస్తున్నప్పుడు తరుచూప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు అలాగే రోడ్డుపక్కన ఉన్న ఇల్లువారికి దూళి, దమ్మువల్ల ఊపిరితిత్తుల వ్యాధి, కిడ్నీవ్యాధిస్తులుగా అయ్యారని తక్షణమేరోడ్లు మరమ్మతులుచేపట్టిలని లేకుంటే సీపీఐపార్టీ ఆధ్వర్యంలోస్థానికులుతో కలిసి సంబంధించిన ఆపిసులు ముట్టడించి తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో సీపీఐపార్టీ నాయకులు కోన. లక్ష్మణ, స్థానిక గ్రామస్తులు కరణం. రామకోటి, పరిదేశి, భగత్ సింగ్ యూత్ నాయకులు పూడి సొంతోష్, అచ్చిం నాయుడు,మహేష్,శ్రీను, పాల్గొన్నారు .

## మహిళలను అభివృద్ధి పదంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రత్యేకాధికారి డాక్టర్ ఆర్.నీలయ్య



**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 11 :** మహిళలను అన్ని విధలుగా అభివృద్ధి పదంలో నడిపించడమే ప్రభుత్వ లక్షమమని మండల ప్రత్యేకాధికారి రెడ్డి నీలయ్య పేర్కొన్నారు. శక్రవారం స్థానిక మోదకొండమ్మ తులసీ కళ్యాణ మండ పంలో జరిగిన కార్యక్రమ సమావేశం లో ఆయన మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా డ్వాక్రా సంఘాల మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామి ప్రకారం ఋణ మాఫీ చేసి పెద్ద పీట వేసిందని అఅన్నారు. అలాగే పొదుపు సంఘాలు 1983లో ప్రవేశ పెట్టారని కడప, అనంతపురం, శ్రీకాకుళం, విజయనగరం వంటి జిల్లాల్లో ప్రారంభమై నేడు ఈ సంఘాలు ఆర్థికంగా నిలబడగలిగాయ న్నారు. ఋణాలు పొందుతున్న మహిళలు డబ్బును వృథా చేయకుండా మంచి ఆలోచనల తో వ్యాపారాభివృద్ధి చేపట్టి ఆర్థికంగా ఎదగా లన్నారు. ఏపియం అప్పలనర్సమ్మ మాట్లాడు తూ మండలంలో 1,526 స్వయం సహాయక సంఘాల్లో 14,826 మంది మహిళలకు 39 కోట్ల 58 లక్షల 11 వేల 29 రూపాయలు మొదటి విడత ఋణ మాఫీ జరిగిందన్నారు. వైకాపా నాయకులు వేమవరపు రామధర్మజ, శ్రీనాథు శ్రీనువాసరావు, పిఏసిఎస్ అధ్యక్షులు బసవ పరమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాదిరిగా ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వనవసరం లేదని శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ బూడి ముత్యాలనాయుడు అవినీతి లేని పాలనను అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాటలో పయనిస్తున్నారని అన్నారు. అంతకు ముందు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎంపిపి పెరుమాళ్ల వెంకట్రావు కార్యకర్తల సమక్షంలో పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈఓ సి.హెచ్.ఆర్.ఎమ్. సత్యనారాయణ, సిసి లక్ష్మి, వైకాపా పట్టణ అధ్యక్షులు గంట్రెడ్డి సుదర్శనరావు, బమ్మిశెట్టి శ్రీను, పుట్టా మురళీ, కొట్యాడ భాస్కర్, కుక్కర మోదకొండ, కుక్కర శ్రీధర్, మానేపల్లి కృష్ణ, జాంటీ, మిర్తిపాటి అశోక్, వేమన గణేష్, ఎడ్ల గణేశ్వరరావు, ఎడ్ల హేమంత్, షేక్ ఉన్నీషా, దాసరి లక్ష్మి, పొలిమేర విజయ లక్ష్మి, లకిడపు సుశికళ, ఎడ్ల కళావతి, టిప్పు, బేతాళ గణేష్, బబ్బాది శ్రీను, మండలం నుండి గుమ్మాల చంద్రరావు, బద్దపు తాతారావు, గొల్లవిల్లి విజయ్‌కుమార్, బద్దపు ఆదినారాయణ తదితరులు పాల్గన్నారు. అనంతరం ఈ కార్యక్ర మంలో మహిళలకు ఋణ మాఫీ అయిన చెక్కులను అధికార్లు అందజేసారు.

# విశాఖపట్నం

## బ్లెండర్స్ ప్రైడ్ డిజిటల్ ప్రీమియర్ ప్రారంభించిన ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియాని

**విశాఖపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 11:** పరిశ్రమలో తన 25 సంవత్సరాల సంబరాలు చేసుకోవడానికి ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియాని మరియు బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ల మధ్య నేడు మొట్ట మొదటి డిజిటల్ సహకారం. భారతదేశపు డిజైనర్ వర్గంతో సహకరిస్తూ, భారతదేశపు డిజైన్ అందాన్ని ప్రోత్సహిస్తూ, సంవత్సరాలుగా, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ భారతదేశంలో ఫ్యాషన్ పరిశ్రమ కోసం ప్రమాణాలు నెలకొల్పింది. టూర్ సంప్రదాయబద్ధమైన రన్ వే షోలు నుండి ఫ్యాషన్ పండుగలుగా పరిణమించింది, నేడు ఈ విలక్షణమైన సమయాల్లో, తరుణ్ తహిలియాని సహకారంతో, మై ఐడెంటిటి, మై ప్రైడ్ కథ సంబరాన్ని డిజిటల్ గా ప్రదర్శించింది. తన కళా నైపుణ్యం మరియు హెరిటేజ్ లో సాయంకాలం ప్రదర్శన ప్రైడ్ అంశాల్నిఆధునికంగా మరియు 'ఆలోచనల స్రవంతిని' కలిగిన ఒక గుర్తింపుగా ప్రదర్శించింది. ప్రపంచం అనుసరించడానికి ఒక ఉదాహరణగా నిలవడం ద్వారా ప్రజల జీవితాల్లో 'ఇన్ఫినిట్' అవకాశాల ఆలోచనని సాటిలేని అనుభవం వెల్లడించింది. డిజిటల్ ప్రీమియర్ ద్వారా వేదికను సజీవం చేసి



ప్రభావవంతమైన కథతో పూర్తి అందం, ఆర్భాటాన్ని ఈ విలక్షణమైన మిశ్రమ ఫ్యాషన్ అనుభవాన్ని కలిగి ఉంది.

## వర్షాకాలంలో చిన్నారుల చర్మాన్ని మృదువుగా, సురక్షితంగా ఉంచండి

వర్షాకాలం చిన్నారుల్లో చర్మపు సమస్యలైన దద్దులు, దురద పెట్టడం తదితర సమస్యలను తీసుకు వస్తుంది. వర్షాకాలంలో బాలల చర్మ సంరక్షణకు తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హిమాలయ డ్రగ్ కంపెనీ ఆర్అండ్ డి విభాగంలోని ఆయుర్వేద నిపుణురాలు డా.ప్రతిభ దీని గురించి మాట్లాడుతూ "చర్మపు తేమ మరియు పోషకాంశాలతో కూడి ఉండేందుకు కాలి వేళ్ల నుంచి జుట్టు కుదుళ్ల వరకు వర్షాకాలం ఆరోగ్యంతో కూడిన అలవాట్లను మృదువైన సురక్షిత ఉత్పత్తులను ఉపయోగించుకోవడం ఉత్తమం. ఆలివ్ నూనె మరియు ఆల్మండ్ నూనెను కలిసి ఉన్న సబ్బును ఎంపిక చేసుకోండి, ఉత్తమమైన స్కిన్ సాఫ్ట్‌నర్ బిడ్డ చర్మాన్ని తేమగా ఉంచి, పొడిబారకుండా చూస్తుంది మరియు ఆలివ్ నూనె చర్మానికి పోషణ అందించడమే కాకుండా ఎండిపోకుండా రక్షిస్తుంది. స్నానం అనంతరం చర్మంపై ముడుతలు ఉండే బుగ్గలు, గొంతు, గడ్డం మరియు మోకాళ్లను మృదువుగా తడిలేకుండా శుభ్రం చేసుకోండి. వన మూలికలతో సమృద్ధమైన బేబీ పౌడర్‌ను ఉపయోగించండి. సూక్ష్మజీవుల నిరోధక గుణాలకు మరో పేరైన వెటివర్ చర్మపు దద్దులను తక్కువ చేసేందుకు సహకరిస్తుంది మరియు బిడ్డ చర్మనాన్ని చల్లగా అలానే సరికొత్తగా ఉంచేలా చేస్తుందని" వివరించారు. వర్షాకాలంలో మాడుపై దురద మరియు క్రాడల్ క్యాప్ సమస్యకు మృదువైన మందార మరియు శెనగతో చేసిన బేబీ షాంపూను ఉపయోగించడం ద్వారా వనమూలికలు మార్గాన్ని అనుసరించవచ్చు.

మందార జుత్తును తేమతో కూడి ఉండేలా చేస్తుంది మరియు జుట్టును కండిషన్ చేసేందుకు, మరియు శెనగ జుత్తు పోషణకు సహకరిస్తుంది. అంతే కాకుండా 'నో టియర్స్' సూత్రాన్ని కలిగి ఉన్న షాంపూ కొంచె ఉపయోగిస్తే అది మృదువుగా జుట్టును స్వచ్ఛం చేయడం ద్వారా కళ్లకు ఎటువంటి ఇరిటేషన్ కలిగించకుండా, జుట్టును మృదువగా, మెరుపు వచ్చేలా, సులభంగా శుభ్రం చేస్తుంది.

# ఏపీలో కోటి మందికి కరోనా వచ్చి పోయిందట!

ఇటీవల జరిపిన ఒక సర్వే ఫలితం ఒకటి షాకింగ్ గా మారింది. విన్నంతనే ఉలిక్కిపడేలా ఉన్న ఈ సర్వే ఫలితాన్ని చూస్తే.. ఒక పట్టాన జీర్ణించుకోలేని పరిస్థితి. ఏపీలోని ఐదు కోట్ల మందిలో అధికారికంగా నమోదైన కరోనా కేసులు ఐదు లక్షలు మాత్రమే. అయితే.. ఇప్పటికి కోటి మంది వరకు కరోనా వచ్చి పోయిందని.. తాము వైరస్ ప్రభావానికి లోనై ఉన్నామన్న విషయం కూడా ఆ కోటి మందికి తెలీదంటూ తాజాగా ఒక సర్వే ఫలితం విడుదలైంది. ఇంతకీ ఈ సర్వేను ఎవరు చేశారు? ఎందుకు చేశారు? తాజాగా విడుదలైన సర్వే ఫలితాలు ఏం చెబుతున్నాయి? అన్న వివరాల్లోకి వెళితే.. ఐసీఎంఆర్ మార్గదర్శకాల మేరకు ఏపీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సీరో సర్వేను నిర్వహించింది. దీనికి సంబంధించిన వివరాల్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ విడుదల చేశారు. ఆ వివరాల ప్రకారం ఏపీలోని మొత్తం జనాభాలో 19.7 శాతానికి (దాదాపు కోటి మందికిపైనే) కరోనా వైరస్ సోకి వెళ్లిపోయినట్లు గుర్తించారు. తొలిదశలో అనంతపురం.. తూర్పుగోదావరి.. క్రిష్ణా.. నెల్లూరు జిల్లాల్లో సర్వే నిర్వహించారు. 15.7 శాతం మందికి వైరస్ సోకి.. వెళ్లినట్లుగా తేలింది. రెండో దశలో




మిగిలిన తొమ్మిది జిల్లాల్లోనూ సర్వే నిర్వహించారు. ఏపీలోని ఒక్కోజిల్లా నుంచి 5 వేల మంది చొప్పున మొత్తం 45 వేల శాంపిల్స్ సేకరించారు. వారిలో 19.7 శాతం మందికి వైరస్ సోకిన వైనం కూడా తెలీకుండానే వచ్చి.. తగ్గిపోయినట్లుగా తేలింది. వైరస్ తాలుకూ లక్షణాలు వారిలో కనిపించలేదు. కానీ.. కరోనా సంబంధిత యాంటీబాడీస్ ను వారిలో గుర్తించారు. ఇలాంటి లక్షణాలు అత్యధికంగా ఉన్న జిల్లాల్లో విజయనగరం (30.6 శాతం) తొలి స్థానంలో నిలవగా.. రెండో స్థానంలో కర్నూలు (28.1శాతం) నిలిచింది. శ్రీకాకుళం (21.5).. చిత్తూరు (20.8).. విశాఖ (20.7).. కడప (19.3).. గుంటూరు (18.2).. ప్రకాశం (17.6)లో మందిలో యాంటీబాడీలు కనిపించాయి. పశ్చిమగోదావరి జిల్లా చివరి స్థానంలో నిలిచింది. వైరస్ సోకినట్లు తెలీకుండానే దాన్ని జయించిన వారిలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉండటం విశేషం. యాంటీబాడీస్ నున గుర్తించిన వారిలో మహిళలు 19.9 శాతం ఉంటే.. పురుషులు 19.5 శాతం మంది ఉన్నారు. సర్వే ఫలితాల నేపథ్యంలో రానున్న రోజుల్లో పశ్చిమ గోదావరి జిల్లాలో కరోనా తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అదే విధంగా ప్రకాశం.. కడప జిల్లాల్లోనూ తీవ్ర ఎక్కువ అవుతుందంటున్నారు. అదే సమయంలో విజయనగరం.. కర్నూలు జిల్లాల్లో కేసుల నమోదు క్రమంగా తగ్గుముఖం పడతాయని భావిస్తున్నారు. వైరస్ వ్యాప్తి ఏ జిల్లాల్లో ఎలా ఉందన్న విషయాన్ని తెలుసుకునేందుకు నిర్వహించిన ఈ సర్వే ఫలితం సంపూర్ణ స్పష్టత వచ్చేలా చేసినట్లు చెబుతున్నారు.

## జాగ్రత్తగా ఉండాల్సిందే.. మరోమార్గం లేదు : మోదీ

కరోనా వ్యాధి పట్ల ప్రజలంతా అత్యంత జాగ్రత్త గా ఉండాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. దేశంలో రోజురోజుకూ మహమ్మారి విస్తరిస్తున్నదని ప్రజలు తేలికగా తీసుకుంటే ప్రమాదంలో పడతారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని.. కనీసం రెండు భౌతికదూరం పాటించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా ఉమ్మి వేయద్దని సూచించారు. బిహార్ లో రూ. 20050 కోట్లతో ఏర్పాటుచేయనున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని గురువారం ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత్స్యసంపద యోజన పథకం మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకంలో దేశంలో సంపద సృష్టి జరుగుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాలకు ఈ పథకాన్ని విస్తరిస్తామన్నారు.

**ఇదో విప్లవాత్మక పథకం**

మత్స్యసంపద యోజన పథకం ఎంతో విప్లవాత్మకమైనదని ప్రధాని మోదీ చెప్పారు. మరో నాలుగేళ్లలో దేశంలో చేపల ఉత్పత్తిని రెట్టింపు చేయాలనేది తమ లక్ష్యమన్నారు. పాల రైతుల కోసం ఈ గోపాల అనే మొబైల్ యాప్ను



కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పాడి రైతులకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.

**వ్యాక్సిన్ వచ్చేవరకు జర భద్రం**

కరోనాకు వ్యాక్సిన్ తీసుకొచ్చేందుకు ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఎంతో కృషిచేస్తున్నారని ప్రధాని చెప్పారు. అప్పటివరకు ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారిని వయోవృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు.

## భీమిలి గ్రామాలను అభివృద్ధి లోకి తీసుకొస్తాం : మంత్రి శ్రీనివాసరావు

**భీమునిపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 11:** భీమిలి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను; రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. భీమునిపట్నం మండలం, రేఖవాణిపాలెం పంచాయితీ, మరడపాలెం, మూలకుద్దు గ్రామాల్లో సి.సి డ్రైన్స్, రోడ్లను ప్రారంభించారు. అనంతరం మూలకుద్దులో ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అందిస్తున్న పోషకాహార కిట్లను గర్భవతులకు, బాలింతలకు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భీమిలీలోని గ్రామాలను అభివృద్ధి పథకం లోకి తీసుకుని వస్తామనీ తెలిపారు. కార్యక్రమములో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**తగరపువలస, వార్తావళి, సెప్టెంబర్ 11:** భీమునిపట్నం మండలం లోని దాకమర్రిగ్రామంలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన పాఠకులకు విదితమే. కాగా అగ్ని ప్రమాదంలో ఆస్థి నష్టం జరిగిన బాధిత కుటుంబాలకు మాజీ సర్పంచ్ చెల్లూరి కృష్ణారావు, చెల్లూరి నాని ఆర్థిక సహాయం అందించారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి న గాడు సన్యాసులు కుటుంబానికి 5 వేల రూపాయలు 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు, దేనా బోయిన మంగ కుటుంబా నికి 10 వేల రూపాయలు 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అగ్నిప్రమా దంలో సర్వం కోల్పోయిన ఆ ఇద్దరికి మావంతు సహాయ సహకారాలు అందించామనీ తెలిపారు.

## నాగవంశీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి

**భీమునిపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 11:** నాగవంశీయులకు ప్రత్యేక కార్పో రేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, శాసన మండలి సభ్యులు జంగా కృష్ణ మూర్తి, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి లకు వినతిపత్రం అందజేసినట్లు విశాఖపట్నం జిల్లా నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు శ్రీను చెప్పారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నాగవంశీయులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవా లని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, పద్మనా భం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంటుబోతు రాంబాబు, మొకర అప్పల నాయుడు,కె పి సత్యన్నారాయణ, మద్దిల వెంకట రమణ, బోని అప్పల నాయుడు, కనకల వెంకట రమణ, బోని సన్యాసి నాయుడు, కరుభుక్త అప్పలనారాయణ నాగవంశీయులు పాల్గొన్నారు.

## మరో మాట నిలబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్

### రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి

**రాజంపేట, వార్తవళి, సెప్టెంబర్ 11:** ఇచ్చిన ప్రతి మాటను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకుంటున్నారని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ సంవత్సర కాలంలోనే నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాజంపేట శాసన సభ్యులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి అన్నారు.కడప జిల్లా సుండుపల్లి మండలంలో మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమాల్లో అయన పాల్గొన్నారు.ఈ సంధ్బంగా అయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పనిచేస్తుందని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం సుండుపల్లి మండలంలోని 678



స్వయం మహిళా సంఘాలకు 24కోట్ల 34 లక్షల రూపాయల చెక్కును అందజేశారు .అంతకు ముందు సుండుపల్లి మండలంలొ కోటి అరవై లక్షల వ్యయం తో నిర్మించబడే కస్తూర్బా జూనియర్ కాలేజీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,సుండుపల్లి మండలం ఇంచార్జ్ మేడా విజయ శేఖర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ అజంతమ్మ,శివారెడ్డి, ఆరం రెడ్డి,సుండుపల్లె ప్రభుత్వ అధికారులు డ్వాక్రా మహిళలు, సుండుపల్లె మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎం.పి.మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం

**రాజంపేట, వార్తవళి, సెప్టెంబర్ 11:** కడప జిల్లా రాజంపేట పట్టణము వై.యస్.ఆర్.సర్కిల్ నందు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెనిగలపాటి పెంచలయ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అకేపాటి మురళి రెడ్డి,పట్టణ కన్వీనర్ పోలా శ్రీనువాసులు రెడ్డి, చొప్పా ఎల్లారెడ్డి, ఈశ్వరయ్య, పసుపు లేటి సుధాకర్, నవీన్, అవినాష్, విష్ణు, యూసఫ్, జహీద్, బోనం మోహన్, గోవిందు బాలక్రిష్ణ, రెడ్డియ్య, అశోక్, గురు మోహన్, పాల్గొన్నారు.



## పీపీపీ ముసుగులో ప్రభుత్వ ఆస్తుల కేటాయింపు అన్యాయం


### మద్దిలపాలెం ఆర్టీసి కాంప్లెక్స్ స్థల పరిరక్షణకు ఉద్యమిస్తాం

### వైస్సార్ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించిన సీపీఐ

**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 11:** విశాఖ నగర పరిధి మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ స్థలాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించేందుకు పీపీపీ పద్ధతిలో ప్రైవేటు నిర్మాణ సంస్థలకు అప్పజెప్పాలన్న వైస్సార్ ప్రభుత్వ నిర్ణయాన్ని సీపీఐ వ్యతిరేకిస్తోందని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు బాధ్యత వహిస్తూ ప్రభుత్వమే నిర్మాణాలు చేస్తే బాగుంటుందని సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు అభిప్రాయపడ్డారు.వైస్సార్ ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలు విలువు చేసే ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.పీపీపీ పద్ధతిలో నిర్మాణాలు చేపట్టడం వెనుక భారీ కుట్రకోణం దాగివుందని పేర్కొంటూ ఇంత ఖరీదైన భూములను లీజు పేరుతో ప్రైవేటు వారికీ కేటాహిస్తే తిరిగీ ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే అవకాశం ఉంటుందా అని ప్రశ్నించ్చారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయం, సత్యవోలు

రామాయణంలో రాముడు రావణుడిని సంహరించి బ్రహ్మహత్యా పాతకం కలిగినందుకు దేశంలో చాలా చోట్ల శివలింగాలని ప్రతిష్ఠించాడని తెలుసు, అదేవిధంగా మహాభారతంలో పాండవులు కూడా అదేవిధంగా కొన్ని చోట్లా శివలింగాలను ప్రతిష్టించారని పురాణాలూ చెబుతున్నాయి. అయితే ఇక్కడ విశేషం ఏంటి అంటే ఈ ఆలయంలో మాత్రం శివలింగాన్ని పాండవుల మనుమడు శివలింగాన్ని ప్రతిష్టించాడని స్థల పురాణం చెబుతుంది. మరి ఈ ఆలయం ఎక్కడ ఉంది? ఈ ఆలయ విశేషాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణానికి 8 కీ.మీ. దూరంలో రాచర్ల మండలం సత్యవోలు గ్రామంలో శ్రీ రామలింగేశ్వరాలయం ఉంది. ఇది చాలా పురాతన ఆలయం. ఈ ఆలయంలో పాండవుల మనుమడు జనమేజయుడు శివలింగాన్ని ప్రతిష్టించాడు. ఆ తరువాత కాలంలో చాళుక్యుల



రాజులచే ఆలయ నిర్మాణం జరిగింది. 6 వ శతాబ్దంలో బాదామి చాళుక్యులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఈ ఆలయం ప్రాచీనతో బాటు విశిష్టత చాటుకుంటూ ఉన్న గొప్ప ప్రసిద్ధ దేవాలయంగా నిలిచింది. ఈ దేవాలయం చాలా ఎత్తుగా ఉంటుంది. ఈ ఆలయ వాస్తు శిల్పకళ మహానంది ఆలయాన్ని పోలి ఉంటుంది. అయితే మహానంది ఆలయాన్ని కూడా చాళుక్యులు నిర్మించారు. ఇక్కడ చాళుక్యులచే నిర్మించబడిన భీమలింగేశ్వర, రామలింగేశ్వర ఆలయాలు చాలా ప్రసిద్ధి చెందినవి. వీటిని జాతీయ వారసత్వ సంపదగా భారత ప్రభుత్వం ప్రకటించింది.ఈ ఆలయంలోని గర్భగుడి గోడలకు ఉన్న గుళ్ళలో ఈశ్వరుని విగ్రహం, లింగోద్భవమూర్తి, దుర్గాదేవి ప్రతిమలు ఉన్నాయి. ఇక గర్భగుడి మధ్యలో రామలింగేశ్వర రూపమైన శివలింగం ఉంది. ఇక్కడ శిఖరం పైన ఉన్న కలశం భక్తులను కనువిందు చేస్తుంది. ఇంకా ఈ



ఆలయంలో నటరాజ విగ్రహం కూడా ఉంది. ఈ ఆలయ ప్రాంగణంలోనే మొత్తం ఆరు దేవాలయాలున్నాయి. వాటిలో అన్నిటికంటే భీమలింగేశ్వరస్వామి ఆలయం పెద్దదిగా చెబుతారు. ఇలా ఇక్కడ శివుడు రామలింగేశ్వర స్వామిగా వెలసిన ఈ ఆలయానికి శివరాత్రి సమయంలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. సత్యవోలు రామలింగేశ్వరస్వామి దేవాలయ వాస్తు శిల్ప కళ మహానంది ఆలయాన్ని తలపిస్తుంది. మహానంది దేవాలయాన్ని కూడా చాళుక్యులే నిర్మించారు. శైవులైన చాళుక్యులు ఆంధ్రదేశంలో అనేక శివాలయాలను నిర్మించారు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006